www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 168 | సోమవారం | 14, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## ఎస్‌సి వర్గీకరణ అమలుకు ముహూర్తం ఖరారు

- ఏప్రిల్ 14 నుండి అమలులోకి రానున్న చట్టం
- అంబెడ్కర్ జయంతి రోజున ఉత్తర్వులు
- దశాబ్దాల డిమాండ్‌కు కాంగ్రెస్ సర్కార్ గ్రీన్ సిగ్నల్
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య): ఎస్‌సి వర్గీకరణ అమలుకు ముహూర్తం ఖరారయ్యి ంది. ఏప్రిల్ 14 నుండి ఎస్‌సి వర్గీకరణ అమలులోకి రానుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న వర్గీకరణ అంశం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలులోకి తెచ్చామని ఆయన తెలిపారు. ఆదివారం డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ సచివాలయంలో ఎస్‌సి వర్గీకరణపై వేసిన

మిగతా 2లో..

# భూ భారతి వందేళ్లు ఖాయం

- సామాన్య రైతుకూ అర్థమయ్యేలా వెబ్‌సైట్
- పకడ్బందీగా భద్రతాపరమైన చర్యలు ప్రతి
- మండలంలో కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహనా
- సదస్సులు ప్రజలకు, రైతులకు అవగాహన..
- సందేహాల నివృత్తి పోర్టల్ బలోపేతానికి ప్రజల నుంచే సలహాలు, సూచనలు..
- వాటి ఆధారంగా మార్పులు, చేర్పులు: ముఖ్యమంత్రి రేవంత్

హైదరాబాద్, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య): భూ సమస్యల పరిష్కా రం, లావాదేవీలకు చెందిన సమాచారం సామాన్య రైతులకు, ప్రజలకు సులభంగా అందబాటులో ఉండే లా భూ భారతి పోర్టల్ ఉంటుందని సిఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. అత్యాధునికంగా భూ భారతి వెబ్‌సైట్ ఉండాలని, ఈ వెబ్‌సైట్ కనీసం 100 ఏళ్ల పాటు ఉం టుందని వ్యాఖ్యానించారు. భద్రతా పరమైన సమస్యలు రాకుండా పకడ్బందీగా ఫైర్‌వాల్స్ ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు.

భూ భారతి నిర్వహణ బాధ్యతను విశ్వసనీయత కలిగిన సంస్థకు అప్పగిస్తే బాగుంటుందని అన్నారు. భూభారతి పోర్టల్‌ను సోమవారం మాదాపూర్‌లోని శిల్పకలావేదికగా ప్రారంభించనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో భూ భారతికి సంబంధించి పలు అంశాలపై సిఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. భూ భారతి పోర్టల్‌ను పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకొచ్చేందుకు రాష్ట్రంలో మూడు మండలాల్లో పైలట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేసుకొని అక్కడ కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రజలకు, రైతులకు భూభారతిపై అవగాహన కల్పించాలని సిఎం సూచించారు. ఆయా సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చే సందేహాలను నివృత్తి చేయాలని



అధికారులకు సూచించారు. అదేవిధంగా ఈ భూ భారతిపై అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ కలెక్టర్ల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించాలని సిఎం ఆదేశించారు.

### ప్రజల నుంచి వచ్చే సలహాలు స్వీకరించాలి

భూ భారతి పోర్టల్ సామాన్య రైతులు, ప్రజలకు అర్థమయ్యేలా, సులభమైన భాషలోఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోర్టల్ బలోపేతానికి ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. వెబ్‌సైట్‌తో పాటు



యాప్‌ను పటిష్టంగా నిర్వహించాలని చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, భూపరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్, సిఎం ఓఎస్‌డి వేముల శ్రీనివాసులు, రెవెన్యూ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్, సిసిఎల్‌ఎ కార్యదర్శి మకరంద్ పాల్గొన్నారు.



## అపార నష్టం

- పలుచోట్ల నేలవాలిన పంటలు
- మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- మామిడి, మిర్చి పంటలకు నష్టం
- ఆందోళనలో రైతాంగం
- ఈదురుగాలులకు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

హైదరాబాద్, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య): రాష్ట్రం లోనిఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, జనగామ జిల్లాల్లో ఆదివారం భారీ వర్షాలు

మిగతా 2లో..

## 2029 ఎన్నికలకు భూభారతి రెఫరెండం

- ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు
- జూన్ 2 నాటికి రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి
- ఒకేసారి పోర్టల్‌ను సందర్శించవద్దు..
- ఆగిపోయే ప్రమాదంఉంది
- నేడు అంబేద్కర్ జయంతి సందర్భంగా పోర్టల్‌ను సిఎం జాతికి అంకితం చేస్తారు
- ధరణి పేరిట కొల్లగొట్టిన భూములపై ఫోరెన్సిక్ ఆడిట్
- వచ్చే నెల మొదటివారంలో గ్రామ పరిపాలనా అధికారుల వ్యవస్థ
- మీడియాతో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇష్టాగోష్ఠి



హైదరాబాద్, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో అందరి భూములకు భద్రత కల్పించడమే ప్రధాన ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని, భూ భారతి పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తున్నామని రెవెన్యూ, హౌ సింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. భూ భారతి పోర్టల్‌ను రాష్ట్రమంతటా ఒకేసారి ప్రారంభిస్తే తప్పులు సరిచేయడం ఇబ్బంది అవుతుందని, అందుకే తొలుత ప్రయోగాత్మకంగా మూడు జిల్లాలలోని మూడు మండలాలలో ఈ చట్టాన్ని అమలు చేయబోతున్నామని తెలిపా రు. ఈ మూడు మండలాలలో వచ్చిన సమస్యలను పరిష్కరించి, ఆ ఫలితాలను దృష్టిలో పెట్టుకొని జూన్ 2వ తేదీ నాటికి భూ భారతిని పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకువస్తామని చెప్పారు. భూ భారతి పోర్టల్‌ను సోమవారం(ఏప్రిల్ 14) ప్రారంభించనున్న నేపథ్యంలో సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో ఆదివారం రెవి న్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ఈ భూభారతి చట్టాన్ని, పోర్టల్‌ను ప్రజలకు అంకితం చేస్తారని వెల్లడించారు. రాష్ట్రంలో రైతుల భూముల పరిరక్షణ బాధ్యత ఈ ప్రభుత్వానిదే అని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. ఽప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ధరణిని బంగాళాఖాతంలో వేసి అందరికీ ఆమోదయోగ్యమైన భూ భారతి చట్టాన్ని తీసుకురావడం, అందులో రెవెన్యూశాఖ మంత్రిగా తనకు భాగస్వామ్యం అయ్యే అవకాశం వచ్చినందుకు తన జన్మ ధన్యమైందని వ్యాఖ్యానించారు.

### ధరణి ముసుగులో జరిగిన భూ అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిట్

భూ భారతి చట్టం 2029 శాసనసభ ఎన్నికలకు తమకు రిఫరెండం అని గతంలో శాసనసభలోనే ప్రకటించామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు కూడా మరోసారి అదే విషయాన్ని స్పష్టం చేస్తున్నానని తెలిపారు. భూములపై రాష్ట్ర ప్రజలకు, రైతాంగానికి ఒక భరోసా, భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ చట్టం రూపొందించామని తెలిపారు. గతంలో మాదిరిగా రాత్రికి రాత్రే ఇద్దరు వ్యక్తులు కలిసి చట్టాన్ని రూపొందిస్తే తమ ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా రైతులు, మేధావులు నిపుణులతో చర్చించి చట్టాన్ని రూపొందించామని చెప్పారు. గతంలో చెప్పినట్లుగానే భూ భారతి చట్టం అమలులోకి వచ్చిన తర్వాత ధరణి ముసుగులో జరిగిన భూ అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయిస్తామని పేర్కొన్నారు.

### ఒకే సారి పోర్టల్‌లో ప్రవేశించవద్దు

రాష్ట్రంలో సోమవారం భూ భారతి పోర్టల్ అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో భూ యజమానులు తమ భూమి వివరాలు తెలుసుకునేందుకు ఒకేసారి పోర్టల్‌ను సందర్శించవద్దని మంత్రి పొంగులేటి విజ్ఞప్తి చేశారు. దీనివలన మొత్తం పోర్టల్ ఆగిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. కాబట్టి ఒకేసారి కాకుండా మరుసటిరోజు, ఆ తర్వాత ఎప్పుడైనా భూ యజమా నులు పోర్టల్‌లో తమ భూముల వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. అంతేగాక కొంతమంది ఉద్దేశ పూర్వకంగా పోర్టల్‌ను స్టక్ చేయాలని భావిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఎన్ఐసి ఆధ్వర్యంలో నిర్వహించే భూ భారతి పోర్టల్‌లో ఆధునిక అంశాలను జోడిస్తూ అత్యాధునిక వెర్షన్‌ను ప్రజలకు అందించే ప్రయత్నాలు సాగుతున్నాయని చెప్పారు.

## సిలికాన్ వాలీగా సైబరాబాద్

- రియల్ ఎస్టేట్ రంగానికి ప్రభుత్వం బాసట
- కాంగ్రెస్ పాలనలో నిర్మాణ రంగం విస్తరణ
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య): సైబరాబాద్ నగరం భవిష్యత్‌లో ఆసియాలోని సిలికాన్ వాలిగా రూపాంతరం చెందనుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రోజు రోజుకు విస్తరిస్తున్న హైదరాబాద్ నగరానికి అనుగుణంగా రియల్ ఎస్టేట్ రంగం



విస్తరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన ఆకాంక్షించారు. ఆదివారం

మిగతా 2లో..





## రైతుల సంక్షేమమే లక్ష్యంగా పాలకవర్గం పనిచేయాలి

- అన్ని సమస్యలను పరిష్కరించి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాను
- మంత్రి పదవి కిరీటం కాదు బాధ్యత
- సమర్థతను గుర్తించి మంత్రి పదవి ఇవ్వాలి
- చౌటుప్పల్ సభలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య): రైతుల సంక్షేమమే లక్ష్యంగా వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం పనిచేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ నూతన ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్‌గా ఆకుల ఇంద్రసేనారెడ్డి తోపాటు డైరెక్టర్లు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. నూతన పాలకవర్గం చేత వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి



వేముల రవీందర్ రెడ్డి పదవీ ప్రమాణం చేయించారు. నూతన పాలకవర్గం ను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో పాటు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, బీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి తదితరులు మార్కెట్ నూతన పాలకవర్గం ను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం లోని ఏడు మండలాలలో ఉన్న త్రాగు, సాగు, రోడ్లు, విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాస్ పథకం అమలు తదితర అన్ని సమస్యలను పరిష్కరించి తెలంగాణలోని 119 నియోజకవర్గాలలో మునుగోడు నియోజకవర్గముకు ప్రత్యేక గుర్తింపు తీసుకు వస్తానని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగానే కాకుండా ఎంపీ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ అధిష్టానవర్గం తనపై నమ్మకంతో అత్యధిక ఎమ్మెల్యే స్థానాలతో పాటు భువనగిరి ఎంపీ స్థానాన్ని కూడా గెలిపించే బాధ్యతను తనకు అప్పగించగా కమిట్మెంట్ తో పనిచేసి ఎమ్మెల్యేలనే కాకుండా ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి ని కూడా భారీ మెజార్టీతో గెలిపించి పార్టీ అధిష్టానం

మిగతా 2లో..




## ఈ నెల 27న వరంగల్లో రజతోత్సవ సభను విజయవంతం చేయండి

- మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

నల్గొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య): వరంగల్ లో ఈ నెల 27 న నిర్వహిస్తున్న రజతోత్సవ సభ విజయవంతం చరణి మాజీ మంత్రి గుంతకల్ జగదీశ్వర్ రెడ్డి టిఆర్ఎస్ కార్యకర్తలను కోరారు. ఆదివారం నల్గొండ నియోజకవర్గంలో కార్యకర్తల సన్నాహక సమావేశం స్థానిక లక్ష్మీ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి ,సూర్యపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ 25 ఏళ్ల పండుగకు వెల్లువలా జనాలు తరలివచ్చేందుకు సన్నద్ధం అవుతున్నారు అన్నారు.

సభలు పెట్టడం లో గిన్నిస్ రికార్డ్ మన సొంతం అన్నారు.

పార్టీ పెట్టినప్పుడు చంద్రబాబు లాంటి అతను టిఆర్ఎస్ పార్టీ ఉండదు, మధ్యలోనే బంద్ అయితది అని శాపనార్థాలు పెట్టిండు అని అన్నారు.

.మొదటి వార్షికోత్సవ సభ నల్గొండ లో పెట్టి సూపర్ సక్సెస్ చేసినం అన్నారు .ఎన్నో మైలు రాళ్లను అధిరోహించినం మేము...ఎన్నో రాక్షసులను తరిమికొట్టినం అన్నారు. కాంగ్రెస్ తెలంగాణ ఇస్తాం అని చెప్పి మోసం చేస్తే మన పిల్లలు ఆత్మబలిదానాలు చేసుకున్నారు....తెలంగాణ వాదం ఉంది అని నల్గొండ జిల్లాలో ఎన్నో సభలు పెట్టినం..

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## రాజీవ్ యువ వికాసం గడువు ఈ నెలాఖరు వరకు పొడిగించాలి

**బిసి రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య**

మోత్కూరు, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య): ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూ..6వేల కోట్లతో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఈ నెలాఖరు వరకు పొడిగించాలని బి.సి .రిజర్వేషన్ సాధన సమితి( బి.ఆర్. ఎస్. ఎస్ ) జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం నాడు ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ ఈ యువ వికాసం దరఖాస్తుల కోసం ఏర్పాటుచేసిన మీ సేవలలో , ఆన్ లైన్ సెంటర్లలో సర్వర్ సాంకేతిక సమస్యలు ఏర్పడి మొరాయించడంతో పాటు లక్షల మంది కుల, ఆదాయ, ధ్రువీకరణ పత్రాలు తహశీల్దార్ కార్యాలయాలల్లో పెండింగ్ లో ఉన్నాయని, మూడు రోజులు వరుసగా సెలవు దినాలు కావడంతో దరఖాస్తుదారులకు మరింత గడువు ఇవ్వాలని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని నర్సయ్య కోరారు. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్,పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి , నాయకులు మర్రి ఆనందం, రవి తదితరులు పాల్గొన్నారు.

## బీపీ మండల్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన లోకనబోయిన రమణ ముదిరాజ్

నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య): బీపి మండల్ వర్ధంతి సందర్భంగా నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇంటి ముందు జరిగిన కార్యక్రమంలో పాల్గొని బీపీ మండల్ విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోకనబోయిన రమణ ముదిరాజ్ పూల మాలలు వేసి



ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నామన్నారు.

బీపీ మండల్ ఓబీసీల అభివృద్ధికి రిజర్వేషన్ అంశమై తయారుచేసిన సిఫార్సులను పూర్తిగా అమలు పరచినట్లయితే దేశవ్యాప్తంగా ఓబీసీలకు న్యాయం చేసిన వారవుతారని కావున అన్ని రాజకీయ పార్టీలు కూడా వీటిపై దృష్టి పెట్టి బీసీలతో పాటు పోరాడాలని కోరారు, ఇట్టి సమావేశానికి విచ్చేసి బీసీల పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందనీ తెలిపిన బిజెపి పార్టీ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపు తున్నామన్నారు, బీసీలను సమన్వయం చేసి కార్యక్రమం ఏర్పాటు చేసిన జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణను అభినందించారు

## సిలికాన్ వాలీగా సైబరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

సైబరాబాద్‌లోని నోవాటెల్ లో జరిగిన సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ తొలి వార్షికోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అండదండలు అందిస్తోందని ఆయన భరోసా ఇచ్చారు. హైదరాబాద్, సైబరాబాద్‌లతో పాటు రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్న నిర్మాణ రంగానికి అనుగుణంగా ప్రభుత్వం చేయూతనందిస్తుందన్నారు. రియల్ ఎస్టేట్ రంగం మందగిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ప్రస్తావిస్తూ భవిష్యత్ పై ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నిర్మాణ రంగంలో ఉన్న వారికి ప్రభుత్వ పరంగా ఆటంకాలు ఎదురైతే సత్వరమే పరిష్కరించేందుకు తాము ఎప్పుడూ ముందుంటామన్నారు. హైదరాబాద్ నుండి సైబరాబాద్ వరకు జరుగుతున్న అభివృద్ధిలో నిర్మాణ రంగంలో ఉన్న వారికి చేయూతనందించడమే ప్రభుత్వ సంకల్పమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉండగా నిర్మాణరంగాన్ని ఎలా ప్రోత్సాహించిందో అన్నది జగద్విదితామేనన్నారు. హైదరాబాద్ లోని అంతర్జాతీయ రాజీవ్ గాంధీ విమానాశ్రయం మొదలుకుని ఔటర్ రింగ్ రోడ్, పి.వి నరసింహారావు ఎక్స్ ప్రెస్ హైవే, మెట్రో రైలు నెట్ వర్క్‌లతో పాటు మహానగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృష్ణా,గోదావరి జలాశయాలను హైదరాబాద్‌కు తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే అన్నది విస్మరించ కూడదన్నారు.

శరవేగంతో అభివృద్ధి చెందుతున్న మహానగరంలో అంతర్జాతీయ స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. మహానగరంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి కృష్ణా, గోదావరి జలాలను రప్పించడానికి నిరంతరం శ్రమిస్తున్నామని, ఇక్కడ తాగునీటికి ఎటువంటి ఇబ్బంది ఉండబోదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

అదే సమయంలో అమెజాన్, గూగుల్ వంటి అంతర్జాతీయ దిగ్గజాలు ఇక్కడ పెట్టుబడులు పెట్టడాన్ని స్వాగితిస్తున్నామని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ చర్యలకు ఉపక్రమించినట్లు ఆయన తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడుదారులను హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా వసతులు కల్పిస్తుందన్నారు. అందులో భాగంగానే భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వృత్తి నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి రూట్ మ్యాప్ రూపొందించామన్నారు. మూసీ నది పునరుద్ధరణ అంశాన్ని ఆయన ప్రస్తావిస్తూ లండన్ లోని థేమ్స్ ,పారిస్ లోని సైన్, సియోల్ లోని హాన్ నదిలా మరబోతుందన్నారు. ప్రాజెక్టు పూర్తి అయిన మీదట హైదరాబాద్ మహానగరం అంతర్జాతీయ ప్రమాణాలతో సరితూగే నగరంగా రూపొందుతుందన్నారు. అటువంటి హైదరాబాద్ నగరంలోని నిర్మాణరంగంలో ఉన్న వారికి ప్రభుత్వ పరంగా పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.





## కొత్తపేటలో విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్ 2వ స్టోర్‌ను ప్రారంభించిన వైష్ణవి చైతన్య

ఎల్బీనగర్ (వార్తా వేదిక సూర్య): కొత్తపేటలో నూనంగా ఏర్పాటు చేసిన విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్ 2వ స్టోర్‌ను టాలీవుడ్ నటి వైష్ణవి చైతన్య ఆదివారం ప్రారంభించారు. నటిని చూసేందుకు వచ్చిన అభిమానులతో ప్రాంతమంతా కోలాహలంగా కనిపించింది.

అభిమానులకు వైష్ణవి చేతన్య హాయ్ అంటూ..పలకరిస్తూ సందడి చేశారు. స్టోర్ వెలుపల ఆభరణాల కలెక్షన్స్ ను తిలికిస్తూ, ఆమె కలవడిగా తిరిగారు. ఈసందర్భంగా నటి వైష్ణవి చైతన్య మాట్లాడుతూ, గోల్డ్ అండ్ డైమంజ్ జ్యూవెలరీ ఎంతో అద్భుతంగా డిజైన్ చేశారన్నారు. ఇక వెడ్డింగ్ కలెక్షన్ కు విశిష్ట కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తుందన్నారు. తాను కూడా లైట్ వెయిట్ డైమండ్ జ్యూవెలరీ అంటే ఎంతో ఇష్టపడతానన్నారు. ఇక విశిష్ట లో విభిన్నంగా, సంప్రదాయ శైలిని ఆధునికతతో సమ్మిళితంగా చేసిన డిజైన్లు తనను ఎంతో ఆకట్టుకున్నాయన్నారు.

విశిష్ట సీఈఓ, డైరెక్టర్ సిందుజా, మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ప్రతి ఆభరణాన్ని అత్యున్నత నైపుణ్యం కలిగిన కారిగులు శ్రద్ధతో డిజైన్ చేసినట్లు వివరించారు. ప్రతి డిజైన్ ఒక ప్రత్యేకతను కలిగి ఉంటుందన్నారు.

## ఈ నెల 27న వరంగల్లో రజతోత్సవ సభను విజయవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యమంలో నల్గొండ జిల్లా స్థానం పదిలం...మన జిల్లా ఉద్యమాల జిల్లా అన్నారు . ఇక నల్గొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి కోతల మంత్రిగా మారిండు..కోమటిరెడ్డి ఒత్తి చేతకాని మంత్రి... వీళ్ళ చేతకాని తనం వల్లనే రైతులపై మిల్లర్లు దళారులు దాడులకు దిగుతున్నారు అన్నారు . ఇవ్వాళ మిర్యాలగూడలో మద్దతు ధర ఇవ్వమని అడిగితే మిల్లర్లు దళారులు కలిసి రైతులపై దాడులకు దిగుతున్నారు అన్నారు. నిన్న సూర్యపేట లో ఓ రైతు మద్దతు ధర రాక ధాన్యం రాశులకు నిప్పు పెట్టుకున్నాడు అని ,రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అన్నారు. ఎస్ ఎల్‌బిసిని శాశ్వతంగా మూసి వేసే కుట్ర చేస్తున్నారు ఈ దద్దమ్మలు అన్నారు. ఎస్ ఎల్ బి సి ని పూర్తి చేసే దమ్ము లేదు వీళ్లకు ...అందులో ప్రమాదం జరిగితే సహాయక చర్యలు చేసి బాధితులను వెలికితీసే దమ్ము ,తెలివి ఈ కాంగ్రెస్ నాయకులకు లేదు అన్నారు.రేవంత్ ఆంటోన్నీఎన్ని రోజులు భరించాలి అని ప్రజలు బాధపడుతున్నారు..కేసీఆర్ ఉన్ననీ రోజులు రైతులు దైర్యంగా వున్నారుఅని ప్రతి రైతు గుండెల్లో వున్నాడు కేసీఆర్, రైతుల ఆత్మబంధువు కేసీఆర్, రైతులకు బాధ కలగానే కేసీఆర్ ఉంటే బాగుండు అని తలుచుకుంటున్నారు అన్నారు.

.గీ తాగుబోతు కాంగ్రెస్ నాయకులకు మీము భయపడం.. గీ కేస్ లకు భయపడం..వాళ్ళు చేసే అన్నింటికీ వడ్డీతో సహా చెల్లిస్తాం... కాంగ్రెస్ అంటేనే హౌలా గాళ్ళు పాగల్ గాళ్ళు అంటున్నారు ప్రజలు.. మంత్రులు దందా లో మ్యూనిగితెలుతున్నారు అని విమర్శించారు. కోమటిరెడ్డి అనుచరుల దుర్మార్గులాతో నల్గొండ జిల్లా సర్వ నాశనం అవుతున్నది అన్నారు.

ప్రజల సహనం నశిస్తే కోమటిరెడ్డి ని నల్గొండ కు కూడా రానివ్వరు..విల్లు చేయని దందా లేదు అన్నారు. ప్రభుత్వ హాస్టల్స్ లలో కల్తీ నిత్యావసర వస్తువులు సరఫరా చేస్తూ పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు కోమటిరెడ్డి మనుష్యులు... ఇది దుర్మార్గం అన్నారు. వరంగల్ సభ చరిత్రలో నిలిచిపోతుంది అన్నారు.

నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ సభలో ఎంఎల్ సీ మంకేన కోటిరెడ్డి , జేడ్పీ మాజీ చైర్మన్.. బండ నరేందర్ రెడ్డి గ, రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చకిలం అనిల్ కుమార్, జేఏసీ, జి వెంకటేశ్వర్లు, మాలే శరణ్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున రెడ్డి నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, కంచనపల్లి రవీందర్రావు మైనం శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు ఎస్కే కరీం పాషా,నారబోయిన బిక్షం బొజ్జ వెంకన్న, మాజీ జడ్పీటీసీలు తండు సైదులు గౌడ్, తుమ్మల లింగస్వామి,.. పట్టణ మండల పార్టీల అధ్యక్షులు.. బోనగిరి దేవేందర్ పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, దీప వెంకట్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు వంగాల సహదేవ రెడ్డి ధోటి శ్రీనివాస్... మాజీ కౌన్సిలర్లు మారగోని గణేష్, రావుల శ్రీనివాసరెడ్డి గుర్రెడ్డి యుగంధర్ రెడ్డి మెరుగు గోపి,.. సూదిని శ్రీనివాస్ రెడ్డి, బడుపుల శంకర్ సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, ఊట్కూరు సందీప్ రెడ్డి, కందిమల్ల నరేందర్ రెడ్డి కందుల లక్ష్మయ్య తవిటి కృష్ణ, గుండెబోయిన జంగయ్య, కోట్ల జయపాల్ రెడ్డి,యాట జయప్రద రెడ్డి, కొండ్ర స్వరూప కొప్పోలు విమలమ్మ, విజయ గాలి రాధిక, తదితరులు ఉన్నారు

## అపార నష్టం

(మొదటి పేజీ తరువాయి)

కురిసాయి. అక్కడక్కడ రాళ్ళతో కూడిన వర్షం పడింది. ఈదురు గాలులతో పలు గ్రామాల్లో విద్యు త్ సరఫరా నిలిచిపోయింది. చాలా గ్రామాల్లో పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఈదురుగాలులు, ఉరుములు, మె రుపులతో కూడిన వర్షం పడింది. ఈదురుగాలులతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం, మక్కల కుప్పలపై వేసిన పట్టాలు ఎగిరిపోయాయి. నిం డు వర్షంలో పట్టాలను కాపాడుకునేందుకు రై తులు తిప్పలు పడ్డారు. కల్లూరు మండలంలో అకాల వర్షం, భారీ ఈదురు గాలులతో వరి పంట నేలవాలింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలంలో ఆదివారం కురిసిన బారీ వర్షానికి మండల కేంద్రంలోని కొనుగోలు కేం ద్రం వద్ద కొంతమంది రైతులు ఆరబోసిన ధా న్యం తడిసిపోగా, మరికొంతమంది రైతులు పెద్దవాగు ప్రాంతంలో ఆరబోసిన మిర్చి తడిసిపోయింది. ఇంకా కొందరు రైతులు వరికోత కోయకపోవడంతో పంటలు నేలకొరిగాయి. సూర్యాపేట జిల్లా, తిర్మలగిరి, నాగారం, అర్వపల్లి మండలాల్లో గాలి, వడగండ్ల వర్షంతో బీభ త్సం.. సృష్టించింది. రైతులు ఆరుగాలం కష్టం చేసి పంటచేతికి వచ్చే సమయంలో పంట నేలరాలిపోవడంతో గోసపడుతున్నారు. ఆదివారం సాయంత్రం జాజిరెడ్డిగూడెం, నాగారం, తి రు మలగిరి మండలాల్లో భారీ ఈదురు గాలులతో సాయంత్రం

వర్షం కురిసింది. గాలి దుమారానికి మామిడికాయలు రాలి భారీ నష్టం జరిగింది. నాగారం మండలంలోని నర్సింహ్ములగూడెం రహదారిపై భారీ వృక్షం నేలకూలడంతో వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందుల ఎదురయ్యాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో కోసిన ధాన్యాన్ని ఆరబెట్టుకోగా అకస్మాత్తుగా గాలి దుమారం, వడకండ్ల వాన బీభత్సంతో ధాన్యాన్ని రాశులు చేయలేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వరి చేను కోసే సమయానికి గాలి దుమారానికి వరి పంట మొత్తం నేల కొరిగి మూడు మండలాల్లో భారీ నష్టం జరిగిందని రైతులు వాపోతున్నారు.

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా పాలకవర్గం పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

నమ్మకాన్ని నిలబెట్టుకున్నానని, తనకు బాధ్యతలు ఇచ్చినప్పుడే పార్టీ నాయకత్వం తనకు మంత్రి పదవి ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు, తనకు ఏ బాధ్యత ఇచ్చిన కమిట్మెంట్ తో పనిచేస్తాననే నమ్మకంతోనే పార్టీ అధిష్టానం తనకు మంత్రి పదవి ఇవ్వడానికి సుముఖంగా ఉన్నప్పటికీ జానారెడ్డి లాంటి కొంతమంది





పెద్దలు గత 30 సంవత్సరాలుగా అన్ని అనుభవించి తనకు అడ్డుపడుతున్నారని రాజగోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోజు తెలంగాణ కోసం తాను ఎంపీగా పార్లమెంటులో కొట్లాడి పార్టీ అధినేత్రి సోనియా గాంధీని ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించగా, తన సోదరుడు వెంకట్ రెడ్డి తెలంగాణ కోసం తన మంత్రి పదవినే త్యాగం చేశారని, కోమటిరెడ్డి సోదరులు ఏదైనా కమిట్మెంట్ తో పనిచేసి విజయం సాధిస్తారని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిబద్ధతతో పనిచేసే వారికి పార్టీ అధిష్టానం తగిన గుర్తింపును ఇయాల్సిన అవసరం ఉందన్నారు.

ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తాను ఇప్పటివరకు కనీసం వార్డు మెంబర్ కూడా గెలవలేదని, అలాంటి తనను భువనగిరి పార్లమెంటు సభ్యునిగా, మునుగోడు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పనిచేసిన రాజగోపాల్ రెడ్డి తన అనుభవాలతో ఎన్నికల ఇన్చార్జిగా ఉండి భారీ మెజార్టీతో తనను ఎంపీగా గెలిపించారన్నారు. ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ కమిట్మెంట్ తో పనిచేసే రాజగోపాల్ రెడ్డికి పార్టీ అధిష్టానం ఇచ్చిన హామీ మేరకు మంత్రి పదవి ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి కోసం ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో తాము ఎక్కడికి వెళ్లడానికైనా సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యేలు వీరేశం, అనిల్ కుమార్ రెడ్డి లు స్పష్టం చేశారు. మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో చైర్మన్ గా బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రైతుల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తామని తెలిపారు. పదవీ ప్రమాణం చేసిన నూతన పాలకవర్గం ఎంపీ, ఎమ్మెల్యేలను శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్, చిట్యాల, భూదాన్ పోచం పల్లి మండలాలకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణ అమలుకు ముహూర్తం ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సమావేశమై ఎస్సి వర్గీకరణ చట్టానికి తుది రూపం ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. మంత్రివర్గ ఉపసంఘం ఆమోదించిన ఎస్సి వర్గీకరణ తొలి ప్రతిని డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేయ నున్నట్లు ఆయన తెలిపారు.

మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు సబ్ కమిటీ ఉపాధ్యక్షుడు దామోదరం రాజ నరసింహ, పొన్నం ప్రభాకర్, సీతక్కతో పాటు ఎస్సి వర్గీకరణ ఒన్ మెన్ కమిషన్ కు అధ్యక్షత వహించిన రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్, ఎస్సి అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీదర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జస్టిస్ షమీమ్ మక్తర్ ఆధ్వర్యంలో కమిషన్ రూపొందించిన సిఫారసులను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన మంత్రివర్గ ఉపసంఘం వర్గీకరణ చట్టాన్ని ఆమోదించినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లను 59 ఎస్సి ఉప కులాల మధ్యన ఉన్న అంతర్గత వెనుకబాటు తనాన్ని ఆధారం చేసుకుని మూడు గ్రూపులుగా విభజించినట్లు ఆయన తెలిపారు. మొదటి గ్రూప్ లో 15 ఉప కులాలు అత్యంత వెనుకబాటుతనంలో ఉండగా, ఆ 15 కులాల జనాభా 3.288 శాతంగా ఉన్నట్లు గుర్తించినట్లు ఆయన చెప్పారు. ఆ జనాభా ఆధారంగా వీరికి ఒక్క శాతం రిజర్వేషన్లు వర్తింప జేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

రెండవ గ్రూప్ లో రిజర్వేషన్ల ఆధారంగా అంతంత మాత్రం లబ్దిపొందిన ఉప కులాలు 18 ఉన్నాయని ఎస్సి జనాభాలో ఈ 18 కులాల జనాభా 62.74 శాతంగా ఉన్నందున వీరికి 9 శాతం రిజర్వేషన్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఇక మూడో గ్రూప్ లో పై రెండు గ్రూప్ లతో పోల్చి చూసినప్పుడు ఒకింత ముందున్న 26 కులాల జనాభా 33.963 ఉండగా వారికి 5 శాతం రిజర్వేషన్లు కేటాయించినట్లు ఆయన చెప్పారు.

ఎస్సి వర్గీకరణ పై భారత సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన చారిత్రాత్మకమైన తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ నియమించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ఎస్సి ఉప కులాల సామాజిక, ఆర్థిక స్థితి గతులపై లోతుగా అధ్యయనం చేయడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 8,600 పైగా వినతులు స్వకరించినట్లు ఆయన వివరించారు. ఎస్సి కులాల జనాభా ఆర్థిక, ఉద్యోగ,ఉపాధి,విద్యా అవకాశాలపై సమగ్రమైన సమాచారాన్ని తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆ తరువాత క్రమంలో కొత్తగా ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంలో ఎస్సి వర్గీకరణ డిమాండ్ దశాబ్దాలుగా నానుతూ వచ్చిందన్నారు. సుదీర్ఘ కాలంగా చట్టసభలలో ప్రాతినిధ్యం వహించిన తాను ఈ అంశాన్ని 1999 ప్రాంతంనుండి ప్రతీ శాసనసభ సమావేశాలలో ప్రత్యక్షంగా చూశానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి చిత్తశుద్ధిని చాటు కున్నామన్నారు. అందుకు అనుగుణంగానే తెలంగాణా శాసనసభలో వర్గీకరణను ఏకగ్రీవంగా ఆమోదించుకోవడంతో పాటు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదించిన విషయాన్ని ఆయన ఉటంకించారు. కమిషన్ ప్రతిపాదించిన క్రిమిలేయర్ ప్రతిపాదనను సైతం తిరస్కరించినట్లు ఆయన తేల్చి చెప్పారు. ఆర్థిక ప్రమాణాల ఆధారంగా ఉప కులాల హక్కులను హరిస్తే ఏర్పడబోయే పరిణామాలను గమనించి వర్గీకరణ ధర్మబద్ధంగా ఉండేలా తుది రూపు నిచ్చినట్లు ఆయన చెప్పారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణాలో ఎస్సి ల జనాభా 17.5 శాతానికి చేరిందని 2026 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకుని ప్రస్తుతం ఎస్సిలకు ఉన్న 15 శాతం రిజర్వేషన్లను పెంచే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం యోచన చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






## గిరిధారి అవిఘ్నలో రక్తదాన శిబిరం

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** తలసేమియాతో బాధపడుతున్న పిల్లల కోసం ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని గిరిధారి అవిఘ్న కమిటీ సభ్యులు జయసింహరెడ్డి, నికితాఅజ్వానీలు అన్నారు. ఆదివారం వారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భవానీ కాలనీకి చెందిన మహేష్‌కుమార్ 16వ సారి రక్తదానం చేశారు. దీంతో ఆయనను అభినందించి సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బీజేఎంసీ జనరల్ సెక్రటరీ నరేందర్‌బాబు, అశోక్, రమీజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ ఆంధ్రాబ్యాంక్ సర్కిల్ వద్ద చలివేంద్రం ఏర్పాటు

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఆంధ్రాబ్యాంక్ సర్కిల్‌లో అరుణాచల శివసేవ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ప్రతి ఆదివారం రాగిజావ అంబలి పంపిణీ చేయడం జరుగుతుందని సత్‌సంగ్ సభ్యులు తెలిపారు. అలాగే ప్రతి వారం మణికొండ నుంచి ఒక ఏసీ బస్సు అరుణాచలం యాత్రర బయలుదేరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మీ, భారతీయ



జనతా పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు బి.రవికాంత్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు సి.బీరప్ప, రాజేష్, శ్రావణ్, విజయ్‌రెడ్డి, మాల్యాద్రి నాయుడు,అరుణాచల శివ సేవ సత్‌సంగ్ సభ్యులు బద్రీనాథ్, శ్రీహరి, మనోహర్, జగదీష్, లవకుమార్, ధర్మారెడ్డి, శ్రావణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇరువర్గాల మధ్య ఘర్షణ

### తీవ్ర గాయాలకు గురైన ఆసుపత్రిలో చికత్స

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అత్తాపూర్ డివిజన్ ఖాజానగర్‌కు చెందిన సయ్యద్ బాబా(40) ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మద్యం సేవిస్తున్న సమయంలో పక్కనే ఉన్న మరో ముగ్గురితో మాటామాటా పెరిగి ఘర్షణకు దారి తీసింది. దీంతో ముగ్గురు కలిసి సయ్యద్ బాబాపై దాడి చేశారు. ఈ ఘటనలో బాబాకు ముక్కు, చేతులు, శరీరంపై తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకోని గాయపడిన సయ్యద్ బాబాను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. నిందితులు దాడి చేసి పారిపోయారని వారి కోసం గాలిస్తున్న పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## అపూర్వంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. 2012-13 బ్యాచ్కు చెందిన విద్యార్థులు పెద్ద



సంఖ్యలో పాల్గొని గురువులను ఘనంగా సన్మానించి గౌరవించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ కనిపించారు. దీంతో పాఠశాల మొత్తం సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నరేందర్, తిరుపతి, శివారెడ్డి, మల్లేష్, సోనియా, రాధిక, మాధవి, అశ్విని, సంతోష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కరించాలి

### -మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాల

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :**
మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాల తెలిపారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలో పార్టీ తరపున గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

అందులో భాగంగా ది ట్రయల్స్ గేటెడ్ కమ్యూనిటీ, పందెంవాగు పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ మేరకు స్థానిక సమస్యలను పార్టీ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ట్రైల్స్ గేటెడ్ కమ్యూనిటీ దగ్గర నుంచి నెక్నాంపూర్ చెరువు వరకు పారుతున్న పందెంవాగు నుంచి వస్తున్న దుర్వాసనతో ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నట్లు, వెంటనే అరికట్టడంతో పాటు గతంలో జిహెచ్ఎంసి వారు తలపెట్టిన నాలాపై కాంక్రీట్ స్లాబ్‌ను



నిర్మించాలని కోరినట్లు తెలిపారు. పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 10 లో ఉన్న సంగీత అపార్ట్మెంట్ ఎదురుగా ఉన్న ప్రాంతంలో పందెంవాగు పై ఒక చెక్ డ్యామ్ నిర్మించి మురుగు నీటిని షేక్ పేట్ నాలాకు మళ్లించాలని, దాంతో పాటు షేక్ పేట్ నాలాను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని కోరారు.

ది ట్రైల్స్ గేటెడ్ కమ్యూనిటీ ఎదురుగా నిర్మాణమైన రోడ్డుతో కూడిన బాక్స్ డ్రైన్ ప్రజల అవసరార్థం తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ ప్రాంతంలో ఇటీవల షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పడిన కారణంగా తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని, కావున మణికొండ మున్సిపాలిటీ, జిహెచ్ఎంసి, సైబరాబాద్ ట్రాఫిక్ వారు సమన్వయంతో సమస్యలకు అతి త్వరగా పరిష్కారం చూపాలని కోరినట్లు వివరించారు.

ఈ మేరకు సమస్యలను అన్నింటిని పరిష్కరించాలని, లేని యెడల బీఆర్ ఎస్ తరపున పోరాడటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉపేందర్నాథ్ రెడ్డి, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, బుద్ధోలు బాబు, భాను చందర్, రామసుబ్బ రెడ్డి, సుమనళిని, చెరుకూరి బాలాజీ, శ్రీనివాస చారి, రమణ మూర్తి, తిరుపతి, గోపి సాగర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.







# అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా కేంద్రంలో పాలన

### - రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రధాని నరేంద్రమోదీ పాలన కొనసాగిస్తున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ శుద్ధి బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు అంబేద్కర్ జయంతి ఉత్సావలలో భాగంగా విగ్రహ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. నార్సింగి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుల డాక్టర్ లక్ష్మణ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ జన్మించిన స్థలాన్ని, చదువుకున్న కేంద్రాన్ని రూ.900 కోట్లతో అభివద్ధి పరచాలని ప్రధాని నరేంద్రమోదీ నిర్ణయం తీసుకున్నారు అన్నారు. దళితులను బీజే పీ హక్కున చేర్చుకోని దళిత సంక్షేమానికి అంకిత భావంతో పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ నేతలు మొదటి నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానిస్తూ వచ్చారని ఆరోపించారు. ఆయన పార్లమెంటు అభ్యర్థిగా నిలబడితే కాంగ్రెస్ నేతలే అంబేద్కర్‌ను ఓడించారని పేర్కొన్నారు.

అందువల్లే దేశవ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలకు పాలాభిషేకాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రత్నం, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజభూపాల్‌గౌడ్, మహేశ్వరం ఇన్‌చార్జ్ శ్రీరాములుయాదవ్, సీనియర్ నాయకులు ప్రేమ్‌రాజ్, మల్లారెడ్డి, కొమురయ్య, వై.శ్రీధర్, మల్లేష్‌యాదవ్, బీరప్ప, నాగేష్, భిక్షపతియాదవ్, శివరాజ్, అడికె జనార్ధన్, శేఖర్, మన్మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఉప్పర్‌పల్లి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంతో ప్రత్యేక పూజలు

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** ఉప్పర్‌పల్లిలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి శ్రీ వీరాంజనేయ భక్త సమాజం, ఉప్పర్‌పల్లి, గ్రామ ప్రజలు తెలిపారు.

శ్రీ సిద్ధిబుద్ధి సమేత శ్రీ గణపతి, వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య, శివ పంచాయతన, ద్వాదశ జ్యోతిర్లింగ, సంతోషిమాత, ధ్వజస్థంభ 51వ రోజు మండల పూజ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఉదయం 5 గంటలకు దేవతా మూర్తుల అభిషేకం, అలంకరణ, హారతి, 7 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య ప్రాసన, నవగ్రహారాధన, మండపారాధన, గణపతి హెూమం, నవగ్రహ హెూమం, రుద్ర హెూమం, చండీ హెూమం, బలి ప్రధానం, పూర్ణాహుతి , శివపార్వతుల కళ్యాణం, అన్నప్రసాద వితరణ, శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడి పూజ, అనంతరం అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు. ఈలపాటి శ్రీనివాసరాజు భజన బృందంచే భక్తిగీతాలపాలన జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని కోరారు.



# ఉచిత చలివేంద్రం ఏర్పాటు చేసిన విజయ్ కుమార్

**మైలర్‌దేవ్‌పల్లి 13 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని మార్కండేయ నగర్ నివాసి వాక్కు విజయ్ కుమార్, తన తండ్రి గారి జ్ఞాపకార్థంగా బాబుల్ రెడ్డి నగర్‌లో ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవి దాహాన్ని తీరుస్తూ, దినసరి కష్టజీవులకు ఉపశమనం కలిగించేలా ఈ శ్రేయస్సు కార్యక్రమం ప్రేరణగా నిలుస్తోంది.

ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ, “మా నాన్నగారి జ్ఞాపకార్థం ప్రజలకు ఉపయోగపడే మంచి పని చేయాలనే ఉద్దేశంతోనే ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశాను. బాబుల్ రెడ్డి నగర్‌లోని ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటారని ఆశిస్తున్నాను” అని తెలిపారు.
ఈ చలివేంద్రంలో రోజంతా తాగునీరు అందుబాటులో ఉంచాలని ఏర్పాటు చేసిన వాలంటీర్లు చూస్తున్నారు. నాణ్యమైన ఫ్రిడ్జ్, శుభ్రతతో కూడిన నీటితో ఈ చలివేంద్రం ప్రజల ఆకర్షణగా మారింది. స్థానికులు ఈ కార్యక్రమాన్ని మెచ్చుతూ, విజయ్ కుమార్‌ను అభినందించారు. “ఇలాంటి చిన్న కానీ విలువైన సేవలు సమాజంలో మానవత్వాన్ని ప్రదర్శిస్తాయి,” స్థానికులు పేర్కొన్నారు. మరోవైపు, యువత కూడా ఈ కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకుని తమ వంతు సేవ చేయాలనే ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు






## మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన లోడే రఘు బిచ్యా నాయక్‌కి గజమాలతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నారాయణపురం,ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):**
చండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమితులై ప్రమాణ స్వీకారం చేసిన నారాయణపురం మండలం జనగాం గ్రామం చెందినన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లోడే రఘు మెగావత్ బిచ్యా నాయక్ కి భారీ గజ మాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,మాజీ ఎంపిటిసి సభ్యులు బెల్లంకొండ శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం మల్లయ్య ,ఎర్ర లక్ష్మయ్య,గొందిగళ్ళ యాదయ్య, తొలుపూరి యాదగిరి,శనిగల సైదులు, మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,మంచాల దశరథ,నాతి నరేష్ గౌడ్,మండల యువజన కాంగ్రెస్ నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్,భైకానీ కృష్ణ,జక్కల మల్లేష్,బొంగు నవీన్,అన్నమోని శివ,భువనగిరి ఫేరోజ్ భాయ్,భిక్షం,తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకి పాలాభిషేకం

**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు పట్టణ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో త్రిపుడు 600 నుండి 800 వరకు పెంచినందుకు గాను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మరియు తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటానికి పాలభిషేకం చేసి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌౌర విష్ణు ఉపాధ్యక్షులు సుల్తాన్ పురుషోత్తం గర్దాస్ లింగయ్య మరియు కోశాధికారి సాయిని శ్రీకాంత్ కార్యవర్గ సభ్యులు అంబటి రాజయ్య బొజ్జ వెంకటేష్ రచ్చ రమేష్ బోడ యాదగిరి సంఘ సభ్యులు సుల్తాన్ కృష్ణమూర్తి వంగరి బుచ్చి రాములు




ఎలగందుల దేవదాసు గుర్రం నరసింహ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ సలహాదారులు రచ్చ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి బి.ఆర్.ఎస్ నాయకుడు ప్రవీణ్ ఆర్థిక సహాయం

**మోత్కూరు, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామ పరిధిలోని జటంగిబావి”లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ గజస్తంభానికి రూ.. 60, 000లను బి.ఆర్.ఎస్. మండలం నాయకుడు పాటిమట్ల గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు బూడిద ప్రవీణ్ ఆలయ కమిటీ సభ్యులకు ఆదివారం నాడు అందించారు. ఆర్థిక సాయం అందించిన ప్రవీణ్ కు ఆలయకమిటీ అధ్యక్షులు పరాల భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జటంగి రవి, గట్టయ్య, దొండ సత్యనారాయణ, మహేందర్, నర్సింహ్మా, జీవన్ ,ప్రవీణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలి



**వలిగొండ ఏప్రిల్ 13 (వార్తా వేదిక సూర్య):** ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో 24 సంవత్సరాల క్రితం స్థాపించిన టిఆర్ఎస్ పార్టీ 24 వసంతాలు పూర్తి చేసుకొని 25 వసంతంలో అడుగిడుతున్న సందర్భముగా బిఆర్ఎస్ పార్టీ వరంగల్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు లక్షలాదిగా ప్రజలు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని, అబద్దాల పునాదులమీద రాష్ట్రంలో పాలన కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వం వరంగల్ లో జరిగే బహిరంగ సభను అడ్డుకునే ప్రయత్నం చేసిన ప్రభుత్వానికి హైకోర్టు వేసిన మొట్టికాయలతో దిగివచ్చి సభకు అనుమతి ఇవ్వడం తొలి విజయంగా భావిస్తున్నామని అన్నారు. కేసీఆర్ ను 3 వ సారి ముఖ్యమంత్రిగా చేయడం కోసం తెలంగాణ ప్రజలు వచ్చే సాధారణ ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లమాల కృష్ణ, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి బూరుగు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఈ నెల 15 నుండి 17 వరకు స్థానిక శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామీ ఆలయం నుండి యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామీ పాదాల చెంతకు చేపడుతున్న మహా పాదయాత్రకు మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు పైళ్ల శేఖర్ రెడ్డి, గొంగిడి సునీతా, గ్యాదరి కిషోర్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి లు పాల్గొంటున్నారని, ఈ ప్రాంతం నుండి యువకులు, విద్యార్థి సంఘం నాయకులు, బిఆర్ఎస్ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, మొగుళ్ళ శ్రీనివాస్, పనుమటి మమతా నరేందర్ రెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, పలుసం రమేష్, ఆకుల వెంకన్న, కేశిరెడ్డి జనార్దన్ రెడ్డి, ఎండి అఫ్రోజ్, పలుసం రాజు, కోడితాల నాగరాజు , మర్రి వెంకటేశం, జక్కిడి శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, స్వామీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ జర్నలిస్టు పురస్కారం అవార్డు గ్రహీత ఎస్.ఎన్ చారికి

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం..



**మోత్కూరు, ఏప్రిల్ 13 ( వార్త వేదిక సూర్య):** తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వారి రెండు రాష్టాల స్థాయిలో (సామాజిక బాధ్యత – భద్రత విభాగంలో ) ఉగాది ఉత్తమ జర్నలిస్టు పురస్కారం మోత్కూరుకు చెందిన సీనియర్ జర్నలిస్టు (ఈనాడు) ఎస్.ఎన్. చారి పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ. అధిబారం నాడు . ఇండియన్ రెడ్ క్రాస్ మోత్కూరు మండల శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి, శాలువలతో ఘనంగా ఎస్ ఎన్.చారి"ని. సన్మానించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు గుఱ్ఱం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ దాదాపు 35 ఏళ్ల నుంచి ప్రభుత్వానికి ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను వెలిసి తీసి ప్రభుత్వానికి తెలిసేలా కృషి చేసిన సీనియర్ జర్నలిస్ట్ ( ఈనాడు) ఎస్.ఎన్. చారి కి రెండు రాష్ట్రాల స్థాయిలో ఉత్తమ జర్నలిస్ట్ గా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. భవిష్యత్ కూడా ఎస్.ఎన్ చారి మరెన్నో వార్తలు తమ పత్రికల్లో తన దైన శైలిలో ప్రచురించాలని...ఇలాంటి పురస్కారాలు (అవార్డులు) మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా డైరెక్టర్లు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, , మండల శాఖ అధ్యక్షుడు ఓ.సత్యనాథ్, ఉపాధ్యక్షుడు ముప్పా వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మెట్టు మంగేష్, సభ్యులు, కొనతం నాగార్జున రెడ్డి, గుండగోని రామచంద్రు, మహ్మద్ అహ్మద్, గుండు ప్రసాద్, ఉయ్యాల అంజయ్య, బయ్యని రాజు, మజీద్, అశోక్ రెడ్డి, తమ్మినేని శ్రీనివాసరావు, రెడ్ క్రాస్ యూత్ విభాగం జిల్లా అధ్యక్షుడు బీసు మత్స్యగిరి, స్థానిక యూత్ సభ్యులు బందెల రవి, సురిగాల శివ, నవీన్ తదితరులు పాల్గోన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే సామేల్



**మోత్కూరు, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ లోని ఎర్రమంజిల్ లోని జలసౌధ కార్యాలయంలో రాష్ట్ర నీటిపారుదల సివిల్ సప్లై శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన తుంగతుర్తి నియోజకవర్గానికి సంబంధించిన సాగునీరు, త్రాగునీరు పెండింగ్ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూలి తుంగతుర్తి నియోజకవర్గంలోని 9 మండలాల్లోని తాగునీరు ,సాగునీరు సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు అధికారులకు ఎమ్మెల్యే సామేల్ వివరించారు. రానున్న రోజుల్లో అన్ని ప్రాజెక్టులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రధానంగా తుంగతుర్తి నియోజకవర్గంలో బిక్కేరువాగు పై దాదాపు ఆరు చెక్ డాంలు కట్టడం ద్వారా వేల ఎకరాలకు సాగునీరు అందించగలిగామని ఆయన వివరించారు. సాగునీటి కొరత లేకుండా చూడటం వల్లనే పంట దిగుబడి బాగా పెరిగిందని సామేల్ స్పష్టం చేశారు. కొన్ని మండలాల్లో కూడా చెక్ డ్యాం ల అవసరం ఉందని ఆయన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి"కి ధృష్టికి తీసుకెళ్లారు. అడ్డగూడూరు మానాయికుంట గ్రామంలో ,చెక్ డాం , బునాది కాల్వ, శాలిగౌరారం మండలంలోని కేతిరెడ్డి కాల్వల పూర్తిచేస్తే వేలాది ఎకరాలకు నీరు అందించే అవకాశ ముందని సామేలు వివరించారు. అదేవిధంగా ఎస్సారెస్పీ కాలువ మరియు గంధ మల్ల రిజర్వాయర్ ద్వారా మరికొన్ని చెరువులను నింపాలని ఆయన కోరారు. చెరువులు ,,కుంటలు ,ట్యాంకులు నింపడంతో సాగు మరింత పెరుగుతుందని సామేల్ స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని సాగు ప్రాజెక్టులకు మరిన్ని నిధులు కేటాయించాలని ఆయన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి విజప్తి చేశారు. రైతు బాంధవుడు, రైతుల సంక్షేమం కోసం పాటుపడే శ్రామికుడు నీటిపారుదల శాఖ ఉత్తంకుమార్ రెడ్డి"ని ఎమ్మెల్యే సామేలు కొనియాడారు. నీటిపారుదల మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులకు త్వరలోనే శంకుస్థాపనలు జరగాలని మందుల సామేల్ కోరగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సామేల్ తెలిపారు. ఈ సమీక్ష కార్యక్రమంలో టి.పి.సి.సి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ , నీటిపారుదల అధికారులు పాల్గొన్నట్లు సామేల్ తెలిపారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే విధంగా ప్రతి ఒక్కరూ చేయాలి




**మోత్కూరు ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):** కేంద్రంలో ఉన్న భా.జ.పా. ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలన్ని, భారత రాజ్యాంగాన్ని కాలరాస్తూ ప్రజలకు అందవల్సిన సమాన, స్వేచ్ఛ హక్కులను అవమాన పరుస్తూ పరిపాలన చేస్తుందని సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, మోత్కూరు పట్టణ శాఖ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ లు అన్నారు. ఆదివారం నాడు మోత్కూరు మండలం అనాజీపురం గ్రామంలో జై బాబు , జై భీమ్, జై సంవిదాన్ మండల కో-ఆర్డినేటర్ సుంకిశాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ"ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్క పౌరుడుపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మండల సోషల్ మీడియా ఇంఛార్జి పాలోజు శేఖరాచారి, అనాజిపురం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు టెంకల నరేందర్, మతంగి వాసు, నర్సిరెడ్డి, బర్రె వెంకన్న, వెంకట్ రెడ్డి, మాతంగి అనంతమ్మ ,మమత, పరశు రాములు తదితరులు పాల్గోన్నారు.

# భా.జ.పా.మండల కమిటీ ఆధ్వర్యంలో పాలడుగులో అంబేద్కర్ విగ్రహం శుద్ధికరణ



**మోత్కూరు ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను స్మరించుకుంటూ దేశానికి ఆయన చేసిన సేవలను గౌరవ సూచకంగా అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేయాలని భా.జ.పా కేంద్ర కమిటీ మేరకు మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం నాడు శుద్ధికరణ చేసినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో సామాజిక సమానత్వంపై అవగాహన పెంచే దిశగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో భా.జ.పా మండల ప్రధాన కార్యదర్శి రాధారపు మల్లేశం, ఎస్సీ మోర్చా



మండల అధ్యక్షులు కొంపెల్లి గణేష్ , 23 ,24 బూత్ అధ్యక్షులు అల్లా శివప్రసాద్, ముక్కామల గణేష్, బరిగెల పుల్లయ్య, నల్లపోగుల వెంకన్న, బరిగెల రామ నర్సయ్య, కందిగట్ల అజయ్ బత్తిని సతీష్, గుణగంటే జలంధర్ గౌడ్ , గూదే మత్స్యగిరి, మధు తదితరులు పాల్గోన్నారు.

పట్టణ క్షమిటి ఆధ్వర్యంలో ....

భా.జ.పా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి శుద్ధికరణ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ భా.జ.పా అధ్యక్షురాలు చాడ మంజుల రెడ్డి, ఉత్సవాల కమిటీ కన్వీనర్ కందుకూరి, ప్రకాష్ టంగుటూరి వెంకన్న, కొనటం నాగార్జున రెడ్డి గౌరు శ్రీనివాస్ గుప్తా, పోచం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.






## యాదవులకు రాజకీయ అవగాహన తరగతులు

**- పాల్గొన్న బాత్క నరేష్ యాదవ్**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,ఏప్రిల్ 13(వార్త వేదిక):** భువనగిరి పట్టణంలో యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ మరియు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవులకు రాజకీయ అవగాహన తరగతుల కార్యక్రమం నిర్వహించారు. రాబోయే కాలంలో యాదవులకు రావలసిన విద్యా పరమైన హక్కులు, రాజకీయ పరమైన హక్కులు, రాజ్యాధికారం కోసం పోరాడదామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బాత్క నరేష్ యాదవ్, రామన్నపేట మండల అధ్యక్షులు, గోగు వెంకటేశ్వర్లు యాదవ్, ప్రధాన కార్యదర్శి చల్ల ఆనంద్ యాదవ్, రేపాక లింగస్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన బీజేపీ నాయకులు

**యాదాద్రిభువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 13(వార్త వేదిక):** రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ బూత్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్ తల్లి నోముల రావనరసమ్మ అకాల మరణం విషయం తెలుసుకున్న నలగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను



పరామర్శించి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, రాష్ట్ర నాయకులు బంధారపు లింగస్వామి గౌడ్, రామన్నపేట మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు దావనూరు వెంకటేశం, మండల కార్యదర్శి బెజ్జంకి శివకుమార్, సింగారం శ్రీనివాస్, చిల్ల నరేష్, కన్నెబోయిన నరేష్, చిల్ల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

**- హాజరైన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి,**

**- పిఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 13(వార్త వేదిక):** రామన్నపేట మండలంలోని తుమ్మలగూడెం, నిధానపల్లి, భోగారం, కొమ్మాయిగూడెం గ్రామలలో



ఐకెపి మరియు పిఏసిఎస్ అధ్వర్యంలో వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి లు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ పెదగోని వెంకటేష్, నాయకులు పూస బాల నరసింహ, గుత్తా నర్సిరెడ్డి, కునూరు గోపాల్, రామచంద్ర రెడ్డి, అంజి రెడ్డి, జమీర్ రొద్దీన్ ఐలయ్య, కొండ శేఖర్, హరి ప్రసాద్, అధికారులు, గ్రామ రైతులు, గ్రామ నాయకులు, మహిళా సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**మోత్కూరు, ఏప్రిల్ 13( వార్త వేదిక సూర్య):** ఇంటి పరిసరాలలో ,హోటళ్లలలో,ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయలలో ఎలక్ట్రానిక్ వస్తువుల పెట్టేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని అగ్నిమాపక కేంద్రం ఎస్.ఐ. భీముడు నాయక్ అన్నారు. ఆదివారం నాడు మోత్కూరులో అగ్నిమాపక కేంద్రం కార్యాలయం వద్ద అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా వాల్ పోస్టర్ తమ సిబ్బందితో కలిసి



భీముడు నాయక్ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు 101 కాల్ చేసి తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది దాసరి అర్వపల్లి, సిద్దిక్, సాయి, రామచంద్రయ్య, అంజి, స్థానికులు తొంటభాస్కర్, లాధినేని సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎక్స్అఫిషియో డైరెక్టర్‌గా ఏనుగు రఘుమా రెడ్డి

**- సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి నర్సింహా గౌడ్**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ లో వెలిమినేడు గ్రామానికి చెందిన ఎక్స్ అఫీషియో డైరెక్టర్ గా, పిఏసిఎస్ చైర్మన్ కోటాలో నియమితులైన వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి కి వెలిమినేడు కాంగ్రెస్ పార్టీ తరఫున శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహా గౌడ్, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కొంపెల్లి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు టేకుల అంజిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఏనుగు పద్మా రెడ్డి, కాటం సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అంతటి రాజు, వట్టిపెల్లి మల్లేష్, అంశాల శ్రవణ్ కుమార్, గోలి నరేష్, బైకానీ స్వామి, తదితరులు పాల్గొన్నారు.




## శివాజీ విగ్రహాన్నీ ఆవిష్కరణ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహ ఆవిష్కరణ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు శివాజీ యూత్ సభ్యుల గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**వలిగొండ ఏప్రిల్ 13 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బోడుప్పల్ మాజీ



కార్పొరేటర్ దొంతరబోయిన మహేశ్వరి కృపా సాగర్ ఆదివారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్త బండి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భా.జ.పా జెండా ఆవిష్కరణ

**మోత్కూరు, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):** గావ్ చలో గావ్ బస్తి లో మోత్కూరు పట్టణంలో చలో అభియాన్‌లో కార్యక్రమంలో భాగంగా 4వ, బూత్‌లో అధ్యక్షురాలు



టంగుటూరి ధనలక్ష్మి భా.జ.పా జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో బా జ పా. పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల రెడ్డి , భా.జ.పా జిల్లా నాయకులు నాగార్జున రెడ్డి, గౌరు శ్రీనివాస్, దొంతి నర్సింహ్మా రెడ్డి , కందుకూరు ప్రకాష్, ఎడ్ల, రాము, అన్నెపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**ఆత్మకూరు(ఎం),ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన సరోజనకి 55000 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ప్రభుత్వ విప్ ఆలేరు



ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మంజూరు చేయడం జరిగింది.తాజా మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ నల్లారెడ్డి,మాజీ వార్డ్ మెంబర్ మంటి పెల్లి మత్స్యగిరి యూత్ కాంగ్రెస్ నాయకులు గుండెబోయిన నవీన్,వస్పరి కిరణ్,దుర్గం మచ్చగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు టు నల్లగొండ బస్సు పునరుద్ధించాలి

**అంబేద్కర్ విగ్రహానికి వినతి అందజేసిన పరిసర ప్రాంతాల యువకులు**

**మండల ,నియోజకవర్గ కేంద్రానికి వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిసర ప్రాంత ప్రజలు**

**మోటకొండూరు,ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):** నల్లగొండ నుండి ఆలేరు కు గతంలో నడిచిన బస్సు పునరుద్ధరించాలని చాడ గ్రామస్థుడు ఈరగాని శ్రీనివాస్ స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నీ,అధికారులను కోరారు.ఈ మేరకు చాడ, ముత్తిరెడ్డి గూడెం పరిసర ప్రాంతాల యువతతో కలిసి మోటకొండూరు మండల కేంద్రంలో ఉన్న అంబేత్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో నల్లగొండ నుండి ఆలేరు కు ఆర్టీసీ బస్సు నడవడం వలన మండల కేంద్రానికి నియోజకవర్గం కేంద్రానికి వెళ్ళడానికి పరిసర ప్రాంత ప్రజలకు సౌకర్యవంతంగా ఉండదని అన్నారు. గత కొన్ని నెలలుగా బస్సు నిలిపివేయడంతో మోటకొండూరు మండల కేంద్రానికి, ఆలేరు నియోజవర్గ కేంద్రానికి వెళ్ళడానికి పరిసర ప్రాంతాల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ



విషయంలో స్థానిక ఎమ్మెల్యే, ఆర్టీసీ అధికారుల దగ్గరికి పలు మార్లు తీసుకెళ్ళి విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. ఇప్పటికైనా పరిసర ప్రాంతాల ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి బస్సు మళ్ళీ నడిచేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల యువకులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



# సీతారాంపురంలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సీతారాంపురం 1992 - 1993**

**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):**
32 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో చేసుకోవడం జరిగింది
పలువురు విద్యార్థిని విద్యార్థులు బాల్యంని గుర్తు చేస్తూ మాట్లాడారు.

ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు వనమోజు నరసింహ చారి, కుందయ్య, పెండం సత్యనారాయణ, వెంకటాచలం పీఈటి బ్రహ్మచారి మరియు విద్యార్థిని విద్యార్థులు వెల్లంకి శశిధర్ రెడ్డి వనమోజు శ్రీధర్ తీరుపల్లి శ్రీనివాస్ రెడ్డి కాలి మల్లయ్య బత్తిని వెంకన్న పరుశురాములు కొండల్ రెడ్డి రాజిరెడ్డి జిలేందర్ రెడ్డి నరసింహులు నాయిని మంగమ్మ రాములమ్మ తదితరులు మాట్లాడుతూ చాలా సంతోషంగా ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి స్కూల్ లో 10 సంవత్సరాలు చదివి మళ్ళీ 32 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరువాత 1992-93 బ్యాచ్ విద్యార్థులు మన సీతారాంపురం బడిలో నేడు బాల్య మిత్రులు అందరూ ఆత్మీయ సమావేశం ఏర్పాటు సందర్భంగా కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఒక దసరా, దీపావళి,సంక్రాంతి, ఒక బర్త్ డే,మన ఇంట్లో పండుగ చేసుకుంటే అన్ని కలిపితే ఎంత ఆనందంగా ఉంటుందో అంతకుమించి ఈ రోజు 100 రేట్ల బాల్యంలోకి వెళ్లినంత ఆనందానిచ్చిందన్నారు.

అందరు కలిసి సరదాగా అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఒకరి అభిరుచులను ఒకరు పంచుకొంటూ అప్పటి అల్లరి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ మళ్ళీ అల్లరి చేస్తూ ఆటా




పాటలతో గడిపిన ఆనందహేళ మళ్ళీ వస్తే బాగుండని నెమరు వేసారు.దమా వయసు మరిచిపోయి బాల్యములోకి వెళ్లి వచ్చినట్టైంది అని ఈ ఆనంద సమయంలో అందరితో చిన్ననాటి స్నేహితులతో గడపడం ఎంతో అనుభూతి పొందానాని ఈ కలయికతో మాన మిత్రుల కలయిక చాలా ఆనందాన్ని కలిగించింది ఎన్నో రోజులు గడిచినా అదే ఆ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.

గురువులతో మిత్రులతో ఆనందంగా గడిపిన క్షణాలు మాన యొక్క ఆయురారోగ్యాలను పొందేటిగా అనిపించింది ప్రపంచంలో అన్నిటికన్నా గొప్పది స్నేహం అన్నది ఎంతోమంది ప్రముఖులు వారి కవితలు ద్వారా గేయాల ద్వారా జానపదాల ద్వారా తెలియ జేసి నప్పటికీ స్వయంగా పొందే అనుభూతి వేరే విధంగా ఉంటుందని అని ఈ రోజు మా కలయిక ద్వారా తెలిసింది ఎన్నో రోజులు గడిచి అందరికీ వివాహాలై పిల్లాపాపలతో సంతోషంగా ఉండు సంసార సాగరాలు ఈదుతూ అలా స్నేహితులతో కలిసి కష్టసుఖాలను పంచుకోవడం ద్వారా జీవితంలో ఒడిదుడుకులను ఎదుర్కొనే శక్తిని పొందగలిగాం. మన అందరం ఎక్కడ వున్నా అందరం పిల్ల పాపాలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆర్థికంగా ఎదుగుతూ వుండాలని వేడుకొన్నారు..

## శ్రీ ఈదమ్మ దేవి, మడియాలు సీతాలు దేవి దేవాలయ నిర్మాణ కమిటీ ఎన్నిక

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని శ్రీ ఈదమ్మ దేవి, వడియాలు సీతాలు దేవి దేవాలయాల నిర్మాణ కమిటీని రజక సంక్షేమ సంఘం అధ్యక్షుడు చేరాల నరసింహ, గౌరవ అధ్యక్షుడు ఇబ్రహీంపట్నం అంజయ్యల సమక్షంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. నూతన అధ్య క్షునిగా చేరాల లింగయ్య, గౌరవ సలహా దారులుగా చేరాల ప్రకాష్, ఇబ్రహీంపట్నం రమేష్ , ఉపాధ్యక్షులు గా చేరాల భీమరాజు, రామచర్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా



సైదుగాని లింగస్వామి, సహాయ కార్య దర్శిగా చేరాల కిరణ్, చేరాల మహేందర్, కోశాధి కారిగా గోరుగంటి నరసింహ, సభ్యులుగా రామచర్ల పెద్ద పాండు, సైదుగాని శ్రీకాంత్, చేరాల ప్రేమ్ కుమార్, గోరుగంటి సంజీవ, బండి రాల అశోక్, గోరుగంటి శివ, చేరాల నిఖిల్, చేరాలా శ్రీకాంత్ లను ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిని ధులు చేరాల లింగస్వామి, సైదుగాని సత్యనారాయణ, గోరుగంటి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మోత్కూరు, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని వడ్డెర కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇటీవల గొలుసుల (1క్వింటా25కిలోల) బియ్యాన్ని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రుగౌడ్ అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ



కృష్ణ, గొలుసుల రాజు ఇరువురు రోడ్డు ప్రమాదం లో గాయపడిన వారికి ఆదివారం జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహ్మా రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అవిశెట్టి అవిలిమల్లు,మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి,బద్దం నాగార్జున రెడ్డి సహకారంతో 1.25 కార్యదర్శి మందుల సురేష్,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సుంకిశాల అనిల్, పల్లపు సమ్మయ్య, కులపెద్దలు గొలుసుల సోమయ్య, గొలుసుల దుర్గయ్య, రాంరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ లు బందెల రవి, పాలోజు శేఖరా చారి,కృష్ణయ్య,రాజు, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**వలిగొండ, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):** మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన పోలేపల్లి రాము ఇటీవల మృతి చెందగా ఆదివారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమకూర్చిన 10 వేల రూపాయలను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో చెరుకు



శివయ్య, ఈతాప రాములు, మొగిలి పాక నరసింహ, పోలేపల్లి వీరస్వామి, బాలకృష్ణ, స్వామి, బాల నరసింహ, ఎల్ల స్వామి, శంకరయ్య, స్వామి, జహంగీర్, పోలేపల్లి స్వామి, అశోక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 13/04/2025, ఆదివారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 54,91,048/-**

**శ్రీ స్వామి వారికి 2700 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 1,35,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 2,71,250/- |
| కైంకర్యములు | - | 1100/- |
| సుప్రభాతం. | - | 22,300/- |
| బ్రేక్ దర్శనం. | - | 3,94,200/- |
| వ్రతాలు | - | 1,83,200/- |
| వాహన పూజలు | - | 13,500/- |
| VIP దర్శనం | - | 9,30,000/- |
| ప్రచారశాఖ | - | 20,450/- |
| పాతగుట్ట | - | 62,760/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 7,74,000/- |
| యాదఋషి నిలయం | - | 2,54,402/- |
| సువర్ణ పుష్పార్చన | - | 1,31,748/- |
| శివాలయం | - | 12,300/- |
| శాశ్వత పూజలు. | - | 72,500/- |
| పుష్కరణి | - | 1500/- |
| ప్రసాదవిక్రయం | - | 20,09,040/- |
| లాకర్స్ | - | 340/- |
| అన్నదానం | - | 81,752/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 50,000/- |
| ఇతరములు | - | 69,706/- |








# కాంగ్రెస్ నుండి సిపిఎంలో చేరిన యువకులు

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13(వార్తా వేదిక సూర్య):
చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో యువకులు కాంగ్రెస్ నుండి సిపిఎంలో చేరడం జరిగింది. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, మాజీ మండల కార్యదర్శి ఆరూరి శ్రీను లు మేడి మనోజ్ కు సిపిఎం కండువా కప్పి సాధారంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ పేద ప్రజల పక్షాన నిలబడుతూ నికరమైనా పోరాటాలు నిర్వహిస్తుం దాన్నరు, వెలిమినేడు గ్రామంలో సిపిఎం పార్టీకి చరిత్ర ఉందన్నారు, ప్రజా సమస్యల మీద అనేక పోరాటాలు నిర్వహించి స్థానిక ప్రజాప్రతినిధులుగా ప్రజ శ్రేయస్సు కోరి గ్రామ అభివృద్ధికి బాటలు వేశారు. సిపిఎం సిద్ధాంతాలు నచ్చి నిజాయితీ గా ఉండే వారు సిపిఎం పార్టీ లోకి ఆహ్వానిస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మాజీ మండల కార్యదర్శి అరూరి శ్రీను, గ్రామ కార్యదర్శి పంది నరేష్, 1వ శాఖ కార్యదర్శి అరూరి దుర్గయ్య, 3వ శాఖ కార్యదర్శి సురకంటి మోహన్ రెడ్డి,సహాయ కార్యదర్శి ఆడెపు రమేష్,దేశబోయిన నర్సింహా మామిడి రాములు, అరూరి శంబయ్య, దేశబోయిన లింగస్వామి,చిర్రగొని లింగయ్య, ఎరుకొండ బసవయ్య, గోలి సాయి కిరణ్, సైదులు,గడ్డం నర్సిరెడ్డి, మేడి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులలో విద్యార్థుల నమోదుకు కృషి చేద్దాం

**- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13, (వార్తా వేదిక సూర్య): టీఎస్ యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నల్లగొండ జిల్లా కార్యాలయం ముందు రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు క్రమక్రమంగా తగ్గుతుందని ప్రతి యుటిఎఫ్ కార్యకర్త





కర్తవ్యం గా తీసుకొని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడుల్లో చేరే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వ విద్యా వల్ల మాత్రమే అంతరాలు సమాజం ఏర్పడుతుందని తెలిపారు .

జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమర్ల వెంకటేశం మాట్లాడుతూ అధ్యయనం, అధ్యయనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా, హక్కులు - భాధ్యతలు రెండు నేత్రాలుగా ముందుకు పోతూ ప్రభుత్వ విద్యా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యా వ్యవస్థని మార్చాల్సిన అవసరం ఉందని దానికోసం టిఎస్ యుటిఎఫ్ పనిచేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి ,రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, జిల్లా కార్యదర్శిలు గేర నరసింహ, నల్లపరాజు వెంకన్న, పగిళ్ల సైదులు, కొమ్రరాజు సైదులు, పాలబిందెల రాజశేఖర్, మండల బాధ్యులు రవీందర్, సైదులు, రాంబాబు, కృష్ణ, ప్రసాద్, రమణ ,నవీన్ రెడ్డి, భూరానుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో సీట్లు సాధించిన విద్యార్థులకు విపంచి ఫౌండేషన్ వారి ఘన సన్మానం

చిట్యాల రూరల్, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):
గత ఫిబ్రవరి నెలలో 5వ తరగతికి నిర్వహించిన గురుకులం ప్రవేశ పరీక్షలో విపంచి ఫౌండేషన్ ద్వారా గుండ్రాంపల్లి,బోయగుబ్బ ,వెల్లంకి తుమ్మల గూడెం,బ్రాహ్మణ వెల్లెంల గ్రామాలలో నిరుపేద విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ మరియు ఉచిత ఆన్లైన్ కోచింగ్ 40 రోజులపాటు ఇవ్వడం ఇవ్వడం జరిగింది. ఈ ప్రవేశ పరీక్షలో 16 మంది విద్యార్థులు వివిధ గురుకులాలలో సీట్లు పొందడం జరిగింది ..ఈ సందర్భంగా గురుకులం లో సీట్లు పొందిన విద్యార్థులకు గుండ్రాంపల్లిలోని విపంచి ఫౌండేషన్ కార్యాలయం లో సీట్లు పొందిన విద్యార్థులకు డిక్షనరీలు ఫౌండేషన్ ఛైర్మన్ అనుముల శ్రీనివాస్ అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఛైర్మన్ మాట్లాడుతూ




నిరుపేద విద్యార్థులకు సరియయిన విద్యా వసతులు అందించే ప్రయత్నం లో బాగంగా నిరుపేద విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరిగిందని 40 రోజుల పాటు ఉచిత ఆన్లైన్ కోచింగ్ ఇవ్వడం ద్వారా 16 మంది విద్యార్థులు సీట్లు పొందడం సంతోశమని అన్నారు . ఇంకా ఈ కార్యక్రమం లో నకిరేకంటి సతీశ్ ,పబ్బతి సిద్దార్థ ,టి. మానస ,సయ్యద్ అమీషా, నిఖిత విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జగాల్ రెడ్డికి అంబేద్కర్ జాతీయ అవార్డు

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):
నల్గొండ జిల్లా కనగల్ మండలం పగిడిమర్రి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు (ఆంధ్రప్రభ విలేకరి) సుంకిరెడ్డి జగాల్ రెడ్డి కి మనం ఫౌండేషన్ వారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డును ప్రకటించారు. కాగా సోమవారం హైదరాబాదులో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును జగాల్ రెడ్డికి అందజేయనున్నారు. అంబేద్కర్ జాతీయ అవార్డును తనకు ప్రకటించడం సంతోషంగా ఉందని జగాల్ రెడ్డి తెలిపారు.



# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్**

నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):
నిలువ నీడలేని నిరుపేదలకు అర్హత కలిగిన ప్రతి కుటుం బానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో సమగ్ర పాదయాత్ర ఆదివారం రోజున కట్టంగూరు మండలం ఐటిపాముల గ్రామంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వం పరిపాలన ఎడల ప్రజలు ఎంతో ఆగ్రహంగా ఉన్నారని తెలియజేశారు గత 14 నెలల కాలంలో ఏ ఒక్క పని కానీ ప్రజా సమస్యలు కానీ సంక్షేమ పథకాల విషయంలో గానీ ప్రభుత్వం పరిష్కరించిన దాఖలాలు లేవని తెలియజేశారు. ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలైన మహిళలందరికీ 2500 రైతు బంధు రుణమాఫీ, ఉపాధిహామీ కూలీలకు 12 వేల రూపాయలు, రేషన్ కార్డులు, 2 వేల నుంచి 4 వేలకు పెన్షన్లు పంపిణీ కానీ ఏ ఒక్కహామీ అమలు కాలేదని తీవ్రంగా విమర్శించారు. కనీసం గ్రామాల మధ్యన లింకు రోడ్లు వేసిన పాపాన పోలేదని అన్నారు



మంచినీటి పైప్లైన్లు మురికి కాలువలు అస్తవ్యస్తంగా మారాయని తెలిపారు. సిపిఎం ఆధ్వర్యంలో ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు ద్వారా చెరువులు నింపే ప్రయత్నం చేయలేదని విమర్శించారు. ఐటి పాముల గ్రామంలో ఉన్న చెరువు ఎండిపోయి కనిపిస్తుందని తెలిపారు. కనీస నీటి లేవల్ని మెయింటైన్ చేయాలని తెలిపారు.గత పది సంవత్సరాలుగా నార్కట్పల్లి అద్దంకి హైవే పైన అంబేద్కర్ విగ్రహాలు తొలగించి కట్టంగూరు పోలీస్ స్టేషన్ లో పెట్టారని దళిత ఎమ్మెల్యేగా ఉన్న చిరుమర్తి లింగయ్య కానీ వేముల వీరేశం గాని పట్టించుకోక పోవడం సిగ్గుచేటు అని తెలిపారు. దళిత ఎమ్మెల్యేలు చిత్తశుద్ధి ఉంటే వాటిని పునః ప్రతిష్టింప చేసేవారని నేడు ఉన్న ఎమ్మెల్యే అయినా కనీసం ప్రతిష్టింప చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. దళిత గిరిజన పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ గతి పది సంవత్సరాలుగా ఇవ్వడం లేదని ఫీజులు చెల్లించలేక కాలేజీలు వదులుతున్న ఘటనలు ఉన్నాయని వెంటనే బకాయి ఉన్న ఫీజులన్నింటినీ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కమ్యూనిస్టులు తప్ప ఇతర పార్టీలు కేవలం అధికారం కాంట్రాక్టులు అనే సోది తప్ప ప్రజా సమస్యల గురించి పట్టించుకునే పరిస్థితి లేదని తెలిపారు.

ఈ పాదయాత్ర బృందానికి టీం లీడర్గా వ్యవహరిస్తున్న పెంజర్ల సైదులు 11 మంది సభ్యులతో మండలంలో పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య పిఎన్ఎం జిల్లా కార్యదర్శి కుమార్ శంకర్ సుధీర్ రామకృష్ణ ఈ సభకు అధ్యక్షత వహించిన సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ రిజర్వేషన్ పితామహుడు బీహార్ మాజీ ముఖ్యమంత్రి మండల్ కమిషన్ చైర్మన్ పిటి మండల 43వ వర్ధంతి...

నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):
ఓబిసి రిజర్వేషన్ల పితామహుడు బీహార్ మాజీ ముఖ్యమంత్రి మండల కమిషన్ చైర్మన్ బిపి మండల 43వ వర్ధంతి కార్యక్రమాన్ని దుదుకు లక్ష్మీనారాయణ బీసీ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం అయినది ఈ సందర్భంగా హాజరైన నల్లగొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్ గౌడ్ బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ టిడిపి నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్.వి యాదవ్ , బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి మాట్లాడుతూ బీపీ మండల్ దేశంలోని రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గా నియామకం కాబడి దేశవ్యాప్తంగా ఉన్న బీసీల జీవనస్థితిగతులను తెలుసుకొని వారి అభివృద్ధికై విద్య ఉపాధి రంగాలలో 27% రిజర్వేషన్ కల్పించడంతోపాటు మొత్తం 40 అంశాలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి అందజేసి ఓబీసీల పితామహుడుగా పేరుగాంచాడని బీసీలు ఎప్పటికి బీపీ మండల్ గారిని మరువరని ఈ సందర్భంగా కొనియాడారు బీపీ మండల్ ఇచ్చినటువంటి నివేదికను ప్రభుత్వాలు చాలా ఏళ్లు తొక్కిపెట్టి



చివరికి వీపీ సింగ్ ప్రభుత్వం ఆగస్టు 7 1990 నా పార్లమెంట్లో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్టు ప్రకటించడం జరిగింది. ఆ తర్వాత ఆధిపత్య వ్యతిరేకిస్తూ కోర్టుకెళ్లడం జస్టిస్ రంగరాజు మిత్ర రంగనాథ్ మిశ్రా ఆధ్వర్యంలోని సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు చెల్లుబాటు అవుతాయని 1992 సంవత్సరంలో తీర్పు చెప్పడంతో దేశవ్యాప్తంగా ఓబీసీలకు 27% రిజర్వేషన్లు ఆనాటి నుంచి అమలవుతున్నట్టుగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ సొల్లేటి ప్రభాకర్ కె పర్వతాలు సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి వేణు యాదవ్ యాదవ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొబ్బలి గోపాలకృష్ణ యాదవ్ బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్ జెర్రిపోతుల రమేష్ గౌడ్ రమణ ముదిరాజ్ వైద్యుల సత్యనారాయణ అంబటి వెంకన్న గుండు వెంకటేశ్వర్లు మామిడి పద్మ కూరెళ్ళ విజయ్ కుమార్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసన్నకుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి గద్దె నాగరాజు వల్ల కీర్తి శ్రీనివాస్ చల్ల కోటేష్ యాదవ్ కుంటి గొర్ల లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువవికాస్ దరఖాస్తు తేదీని పొడిగించాలి

**- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాల డుగు నాగార్జున**

నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):
రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ పేదలకు ఆర్థిక భరోసా కల్పించే దృష్టితో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాస్ పథకానికి అప్లై చేసుకునేందుకు దరఖాస్తు తేదీని ఈ నెల చివరివరకు పొడిగించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నల్గొండ దొడ్డికొమురయ్య భావనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. శని అది సోమవారాలు సెలవులు కావడం, సైట్ ఓపెన్ కాకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని,అప్లై చేసిన దరఖాస్తులు సైతం సెలవు కావడంతో సమర్పించలేకపోయారని, మరియు అనేక రోజులుగాకులం ఆదాయ సర్టిఫికెట్ కొరకు కార్యాలయం చుట్టూ తిరిగిన సెలవులు కారణంగా ఈ పథకానికి అప్లై చేసుకోవడం కష్టంగా వున్నదని, దాని కోసం ఎదురు చూస్తున్నా సైట్ మొరాయించటం సర్వర్ బిజీ వల్ల అతి కొద్ది మందికి మాత్రమే



అవకాశందొరుకుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సేవ, మీ సేవ కేంద్రాల వద్ద తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు పడి కాపులు కాస్తున్నారని అన్నారు. ఏవైనా సర్టిఫికెట్ లేకపోయినా తర్వాత ఎడిట్ ఆప్షన్ ఇచ్చి అప్డేట్ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు. రెవెన్యూ అధికారుల సైతం కుల ఆదాయ సర్టిఫికెట్ లని త్వరగా దరఖాస్తుదారులకు అందించాలని అన్నారు. దరఖాస్తు గడువు ఏప్రిల్ 14 తో ముగుస్తుండడంతో ఆశవహులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రతి ఒకరు అప్లై చేస్తున్నారని ఎంత మందికి ఇస్తారు అనే క్లారిటీ లేదన్నారు. అర్హత వున్నా ప్రతి ఒకరికి ఇవ్వకుంటే ఆందోళన తప్పదని హేచరించారు. ప్రభుత్వం స్పందించి దరఖాస్తు తేదీని మరొకసారి పొడిగించాలని తెలిపారు. ఈ పథకం అమలులో దళారీలు,రాజకీయ పార్టీల నేతలకు అవకాశం లేకుండా అర్హులైన పేదలు అందరికీ పారదర్శ కంగా అందించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశములో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్, పోలె సత్యనారాయణ పాల్గొన్నారు.

# నల్గొండ పట్టణంలో నూతనంగా విస్టా గ్రాండ్ హెూటల్ ప్రారంభం

**నల్లగొండ పట్టణ ప్రజలతో పాటు జిల్లా ప్రజలందరూ సందర్శించి ఆశీర్వదించాలి.**

**నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి**

నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):
నల్లగొండ పట్టణ ప్రజలతో పాటు జిల్లా ప్రజలందరూ విస్టా హెూటల్ ను సందర్శించి ఆశీర్వదించాలని నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్లో నూతనంగా ఏర్పాటుచేసిన విస్టా గ్రాండ్ హెూటల్ను నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి బంకెట్ హాల్నీ లాంఛనంగా ప్రారంభించారు అనంతరం




హెూటల్ యజమాన్యం నాగోజు సతీష్ కుమార్ గార్లపాటి అశ్విని కుమార్ గుడిపాటి ప్రవీణ్ కుమారులు వచ్చిన ప్రముఖులను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన మా విస్టా గ్రాండ్ హెూటల్లో శుభకార్యాలు నిర్వహిం చుకోవడానికి బంకెట హాల్తోపాటు లగ్జరీ రూమ్స్ను అందుబాటులో కలవనిఅతి తక్కువ రేట్లకు అన్ని వసతులు కల్పిస్తున్నామని ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం పరు చుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య మరియు బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి బిజెపి నాయ కులు మాధగోని శ్రీనివాస్ గౌడ్ బండారు ప్రసాద్ లోకబోయిన రమణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ పట్టణంలో కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి టిఆర్ఎస్లో చేరిక

నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):
నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వ ర్యంలో మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సమక్షంలో నల్లగొండ పట్టణంలోని 19వ వార్డు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వింజమూరి లక్ష్మణ్ సులోచన, విప్లవకుమార్ ఆధ్వర్యంలో 120కుటుంబాల వారు ఆ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలోచేరారు.

అదేవిదంగా బిజెపి పట్టణ కార్యదర్శి. ప్రసాద్ రాథోడ్ ఆధ్వర్యంలో 40 కుటుంబాల వారు బిజెపికి రాజీనామా చేసి



బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి సాధరంగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, మాలె శరణ్యా రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కొండూరి సత్యనారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు...

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు 26వ వర్ధంతి

**తెలంగాణ రాష్ట్రబ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మూడుసార్లు ఎమ్మెల్యేగా అసెంబ్లీ స్పీకర్ గా పనిచేసిన దుద్దిల్ల శ్రీపాదరావు 26వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు వారి కార్యవర్గ సభ్యుల సమక్షంలో మోహన్ నగర్ లో ఘనంగా వర్ధంతి కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు గ్రామ సర్పంచ్ స్థాయి నుంచి కోపరేటివ్ జిల్లా చైర్మన్గా సమితి అధ్యక్షులుగా ఎమ్మెల్యేగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్గా అనేకమైనటువంటి ఉన్నతమైన పదవులను నిర్వర్తించారు. నిరంతరం ప్రజల మనిషిగా ఉంటూ ప్రతినిత్యం



పేద బడుగు బలహీన వర్గాల మధ్య లో తిరుగుతూ మా పంతులు మా మనిషి అని జనంలో పేరు తెచ్చుకున్న మహానుభావుడు అని పోచంపల్లి రమణారావు కొనియాడారు. తండ్రికి తగ్గతనయుడిగా వారి కుమారులు ప్రస్తుత ఐటీ అండ్ అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రిగా కొనసాగుతున్న దుద్దిల్ల శ్రీధర్ బాబు రాష్ట్ర పురోగతి కొరకు పాటుపడుతున్న నాయకులు అని కొనియాడారు. ఇంకా ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణసేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు రాష్ట్ర కోశాధికారి మంత్రి సునీల్. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దేవులపల్లి బాలచందర్ శర్మ తదితర బ్రాహ్మణ నాయకులు పాల్గొని శ్రీపాద రావు గారి గురించి వారు రాష్ట్రానికిచేసిన సేవలు గురించి కొన్ని ఆడారు ఇంకా ఇట్టి కార్యక్రమంలో. గూడా రాజేశ్వరరావు ఎన్ రఘు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి దేవులపల్లి అశోక్ కుమార్, ఇంకా ఈ కార్యక్రమంలో చాలా మంది బ్రాహ్మణ నాయకులు పాల్గొని శ్రీపాద రావు సేవలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చేసిన సేవల గురించివాటిని స్మరించుకొని వారికి నివాళులు అర్పించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):** భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా ఏడవ మహాసభలు 12 వ తేదీ శనివారం నల్లగొండలోని ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా పాల్గొన్న ప్రతినిధుల సభ అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందనీ ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ పల్లా దేవేందర్ రెడ్డి ప్రకటించారు.
జిల్లా గౌరవ అధ్యక్షులు గా పల్లా దేవేందర్ రెడ్డి జిల్లా అధ్యక్షులుగా దోటి వెంకన్న ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా సకినాల అంజయ్య ఉపాధ్యక్షులుగా గుండె రవి, కే నాగిరెడ్డి,ప్రధాన కార్యదర్శిగా నూనె వెంకటేశ్వర్లు ,సహాయ కార్యదర్శులుగా రెవల్లి యాదయ్య ,బెల్లం శివయ్య,అలమోని మల్లయ్య, కోశాధికారిగా ఈద రాములు మరియు జిల్లా కౌన్సిల్ సభ్యులుగా 46 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. భవన నిర్మాణ కార్మికులకు ఆన్లైన్ విధానం రద్దు చేయాలని, పెండింగ్ లో ఉన్న క్లెయిములు వెంటనే మంజూరు చేయాలని, ఖాళీగా ఉన్న లేబర్ డిపార్ట్మెంట్ పోస్టను భర్తీ చేయాలని ,సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిత్యం కల్పించాలని, 50 సంవత్సరాల దాటిన భవన నిర్మాణ కార్మికులకు 5 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ,ప్రసూతి మరియు వివాహ కానుకను లక్ష రూపాయలకు పెంచాలని, సహజ మరణానికి ఐదు లక్షలు, ప్రమాద మరణానికి 10 లక్షల బీమా ఇవ్వాలని, కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని తీర్మానించారు. ఏప్రిల్ 21 ,22 తేదీల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో జరిగే భవన నిర్మాణ కారణ సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా నుంచి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని 21వ తేదీన జరిగే ర్యాలీ బహిరంగ సభ ను జయప్రదం చేయాలని దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# రాజీవ్ యువవికాస్ దరఖాస్తు తేదీని పొడిగించాలి

**తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్**

**నల్గొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ పేదలకు ఆర్థిక భరోసా కల్పించే దృష్టితో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాస్ పథకానికి అప్లై చేసుకునేందుకు దరఖాస్తు తేదీని ఈ నెల చివరి వరకు పొడిగించాలని తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం గోపీనాథ్ మాట్లాడుతూ శని,అది సోమవారాలు సెలవులు కావడం, సైట్ ఓపెన్



కాకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని,అప్లై చేసిన దరఖాస్తులు సైతం సెలవు కావడంతో సమర్పించలేకపోయారన్నారు. అనేక రోజులుగా కులం ఆదాయ సర్టిఫికెట్ కొరకు సెలవులు కారణంగా ఈ పథకానికి అప్లై చేసుకోవడంకష్టం గా వున్నదన్నారు.దాని కోసం ఎదురు చూస్తున్న సైట్ మొరాయించటం సర్వర్ బిజీ వల్ల అతి కొద్ది మందికి మాత్రమే అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం పునరఆలోచన చేసి తేదిని పొడిగించాలన్నారు.ఏవైనా సర్టిఫికెట్ లేకపోయినా తర్వాత ఎడిట్ ఆప్షన్ ఇచ్చి అప్డేట్ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు. రెవెన్యూ అధికారుల సైతం కుల ఆదాయ సర్టిఫికెట్ లని త్వరగా దరఖాస్తుదారులకు అందించాలన్నారు.


# ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):** నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉద్యమకారుల బస్సు యాత్రకు, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి దాసరి వెంకన్న ఉపాధ్యక్షులు ముస్తఫా ఘనంగా స్వాగతం పలికారు.అలాగే శ్రీకాంత్ చారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు



అనంతరం అమరవీళ్ల స్థూపానికి పుష్పాలతో నివాళులర్పించి, ఉద్యమకారుల ఫోరం ప్లీనరీ నీ విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేశారు. డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో మ్యానిఫెస్టో పెట్టిన విధంగా ఉద్యమకారులకు 250 గజాల ఇల్లు, 25 వేల పింఛన్ ని ప్రభుత్వం ఒక కమిటీ వేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డు లు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఆయా గ్రామాలలో ఉన్న ఉద్యమకారులను గుర్తించి మొదటి ప్రాధాన్యతగా లబ్ధిదారునిగా ఎంపిక చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు జానకి రెడ్డి, నల్గొండ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్,ఉద్యమకారులు మలపరాజు శ్రీనివాస్, బొడ్డుపల్లి రామకృష్ణ, కట్టా శ్రీనివాస్, రమేష్ చారి, భార్గవ్, వంటిపాక యాదగిరి, ముజీబ్, కాశీ మల్ల యాదయ్య, మనిమధ్య రమేష్ ,రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఓ అంబేద్కరుడా...



## నీవిచ్చిన ఫలమే మా జీవన ప్రయాణం



- కృషి ఫలితమే నేటి వ్యవస్థ
- అణగారిన వర్గాలకు కనిపించని దైవ రూపం

**అంబేద్కర్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలతో.... నివాళలర్పిస్తూ**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు పలకడంతో వెంటనే గుర్తు వచ్చేది భారత రాజ్యాంగం. ఒక జీవి స్వేచ్ఛ, సమానత్వం, సమన్యాయం పొందగలుగుతున్నారు అంటే కారణం ఈ వ్యక్తి అనే చెప్పాలి. ప్రపంచంలో కెల్లా అతిపెద్ద రాజ్యాంగం రూపొందించిన ఘనత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కి దక్కుతుంది. అందుకే ఇయనను రాజ్యాంగ పితామహుడిగా పిలుస్తారు. అందుకు గాను ఏప్రిల్ 14 న జయంతి అధికారిక యంత్రాంగ లాంచనలతో వేడుకలు నిర్వహిస్తారు. ఇలాటి ఘనుడి జీవిత చరిత్ర మనం తెలుసుకోవలసిన అవసరం ఎంతో ఉంది.

అంబేద్కర్ జయంతి వేడుకలు భీమ్ జయంతి, లేదా అంబేద్కర్ జయంతి, "భారత రాజ్యాంగ పితామహుడు" అయిన డాక్టర్ అంబేద్కర్ జన్మదినాన్ని సూచిస్తుంది. శ్రామికులు, మహిళలు మరియు అంటరానివారి అభ్యున్నతి కోసం తన పని మరియు జీవితాన్ని అంకితం చేసిన దళిత ఐకాన్ గౌరవార్థం అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుతారు.

### జననం

భీంరావ్ రాంజీ అంబేద్కర్ అప్పటి సెంట్రల్ ప్రావిన్సెస్‌లో సైనిక స్థావరమైన 'మౌ' అనే గ్రామంలో, మహర్ అనే దళిత కుటుంబంలో ఇప్పటి మధ్యప్రదేశ్ లో రాంజీ మలోజీ సాక్పాల్, భీమాబాయ్ దంపతులకు 14 ఏప్రిల్, 1891 న చివరి సంతానంగా జన్మించారు. ఇతని అసలు పేరు భీమారావు రంజీ అంబావడేకర్. అతని తండ్రి సుబేదార్ హోదా కలిగిన సైనిక అధికారి. ఆయన 1894 సమయంలో పదవి విరమణ చేశారు. అనంతరం రెండు సంవత్సరాల తర్వాత వారు కుటుంబం ఆధునిక మహారాష్ట్ర లోనిరత్నగిరి జిల్లాలో సతారా ప్రాంతంలోని అంటవాడ గ్రామంలో తరలివెళ్లారు. కొంత కాలానికి ఆయనకి ఆరేళ్ళ వయసులోనే అశ్రద్ధ, అవగాహన లేకపోవడం, ఆర్థిక కష్టాల కారణంగా తల్లి చనిపోయింది. మొత్తం 13 మంది తోబుట్టువులలో తొమ్మిది మంది అకాల మృత్యువాత పడగా ఇద్దరు అక్కలు మంజుల, తులసి, ఇద్దరు అన్నలు బలరాం, ఆనందరావు మిగిలారు.

### విద్యాభ్యాసం

అంబేద్కర్ 1907 తన మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణుదయ్యారు. మరుసటి సంవత్సరం, అతను ఎల్ఫిన్‌స్టోన్ కళాశాలలో చేరాడు. ఇది బొంబాయి విశ్వవిద్యాలయంతో అనుబంధంగా ఉంది. అతను మహర్ కులం నుండి అలా చేసిన మొదటి వ్యక్తి పేరు పొందారు. ఎల్ఫిన్స్టోర్ హైస్కూల్ లో అడ్మిషన్ తీసుకుని చేరిన వారందరిలో ఏకైక దళిత వ్యక్తి అంబేద్కర్. ఆ సమయంలో ఆయన తన ఉన్నత కుల పాఠశాల సహచరుల చేత ఎంతో అవమానించబడ్డారు.


### ఉన్నత చదువులు

బిఎ-1912, బాంబే విశ్వవిద్యాలయం,
ఎంఎ -1915, కొలంబియా విశ్వవిద్యాలయం
ఎమ్మెస్సీ- 1921, లండన్ స్కూల్ ఆఫ్ ఏకనామిక్స్,
డీ.ఎస్.సి- 1923, లండన్ విశ్వవిద్యాలయం,
బారిష్టర్ ఎట్ లా - 1924 గ్రేస్ ఇన్ లండన్,
పి. హెచ్. డి- 1927, కొలంబియా విశ్వవిద్యాలయం,
ఎల్.ఎల్.డి- 1952, కొలంబియా విశ్వవిద్యాలయం, గౌరవపట్టా
డి.లిట్ -1953, ఉస్మానియా విశ్వవిద్యాలయం, గౌరవపట్టా

ఒక దళితుడు అంత గొప్ప పేరు సంపాదించుకోవటం ఆనాటి అగ్రవర్ణాలవారికి ఆశ్చర్యం కల్గించింది.

### వివాహ జీవితం

అంబేద్కర్ 1906 సంవత్సరంలో 15 సంవత్సరాల వయస్సులోనే 9 సంవత్సరాల బాలిక అయిన రమాబాయిని వివాహం చేసుకున్నారు. అంబేద్కర్ మొదటి భార్య రమాబాయి 1935లో దీర్ఘకాలం అనారోగ్యంతో మరణించారు. 1940ల చివరలో భారత రాజ్యాంగ ముసాయిదాను పూర్తి చేసిన తర్వాత, ఆయన నిద్రలేమితో బాధపడ్డారు, కాళ్లలో నరాలవ్యాధి నొప్పి రావడంతో ఇన్సులిన్ మరియు హెూమియోపతి మందులు తీసుకుంటూ, చికిత్స కోసం బొంబాయికి వెళ్లి, అక్కడ శారద కబీర్ ఎంబీబీఎస్ ను కలిశారు. ఆమెను ఆయన 15 ఏప్రిల్ 1948న న్యూఢిల్లీలోని తన ఇంట్లో వివాహం చేసుకున్నారు. వైద్యులు మంచి వంటవాడు మరియు వైద్య నిపుణురాలు అయిన సహచరుడిని ఆయనకు సంరక్షణ కోసం సిఫార్సు చేశారు. ఆమె సవితా అంబేద్కర్ అనే పేరును స్వీకరించి, జీవితాంతం ఆయనను చూసుకుంది. 'మాయి' అని కూడా పిలువబడే సవితా అంబేద్కర్, 29 మే 2003న 93 సంవత్సరాల వయసులో ముంబైలో మరణించారు



బిఆర్ అంబేద్కర్ అంటరానితనానికి వ్యతిరేకత, ఆయన సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. దళితులను అంటరానివారని కూడా పిలిచేవారు. ఆయన తన విధానం ద్వారా దళిత బౌద్ధ ఉద్యమానికి ప్రేరణనిచ్చి బౌద్ధ సమాజాన్ని స్థాపించారు. తన పాఠశాల రోజుల నుండే బాబాసాహెబ్ అంట రానితనంతో బాధపడ్డాడు. కుండ నుండి నీరు తీసుకోవడానికి కూడా అనుమతి లేదు.

చాలా సార్లు, ప్యూన్ నీళ్లు తాగాలనుకుంటే దూరం నుండి నీళ్లు పోస్తాడు. కొన్ని నివేదికలలో, ప్రతిరోజూ తనతో తీసుకెళ్లా ల్సిన సంచిపై అతన్ని కూర్చోబెట్టారని కూడా ప్రస్తావించారు.

అప్పుడు డబ్బులు చెల్లించే స్తోమత వున్నా సేవలు అందిచేవాళ్ళు ముందుకు రాకపోవడం వలన మంగలి మహర్లని, చాకలి వీరి బట్టలనూ ముట్టుకునేవారు కాదు. అతని సోదరులే ఇంట్లో బట్టలు ఉతకడం, జుట్టు కత్తిరించుకోవడం చేసుకునేవారు. అంబేద్కర్ తొమ్మిది సంవత్సరాల వయసులో మాసూర్ నుండి గోరేగావ్ కి ప్రయాణం చేయడానికి ఎడ్లబండి వాళ్ళు ఎవ్వరూ ముందుకు రాకపోతే, మసూర్ స్టేషన్ మాస్టర్ సహాయంతో బండివాడికి రెండింతలు కిరాయి ఇచ్చి బండివాడు వెనుక నడువగా అంబేద్కర్ సోదరులే సొంతగా బండి నడుపుకునే వారు.

### బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర

బాబాసాహెబ్ గా ప్రసిద్ధి చెందిన బిఆర్ అంబేద్కర్ ఒక భారతీయ న్యాయవేత్త, ఆర్థికవేత్త, రాజకీయవేత్త మరియు సామాజిక సంస్కర్త. ఆయన రాజ్యాంగ సభ యొక్క ముసాయిదా కమిటీకి అధ్యక్షత వహించారు. భారతదేశంలో మొట్టమొదటి చట్టం మరియు న్యాయ మంత్రి కూడా ఈయనే.

ముంబైలోని సిడెన్‌హామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ ఎకనామిక్స్‌లో ప్రొఫెసర్‌గా బోధిస్తున్నప్పుడు, అతని సహచరులు అతనితో తాగునీటి జగ్గను పంచుకోలేదు. అతను పెట్టుబడి కన్సల్టింగ్ వ్యాపారాన్ని కూడా స్థాపించాడు, కానీ అతని క్లయింట్లు అతను అంటరానివాడని తెలుసుకున్నందున అది విఫలమైంది.

సౌత్‌బరో కమిటీ ముందు సాక్ష్యం చెప్పడానికి బాబా సాహెబ్‌ను ఆహ్వానించారు. ఆ కమిటీ 1919లో భారత ప్రభుత్వ అంటరానితనానికి వ్యతిరేకంగా చట్టానికి సిద్ధమవుతోంది.

అంబేద్కర్ జీ ప్రత్యేక నియోజకవర్గం మరియు అంటరాని వారికి మరియు ఇతర మత వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని వాదించారు. ఆయన 1920లో ముంబైలో మూక్నాయక్ (సైలెంట్ నాయకుడు) అనే వారపత్రిక ప్రచురణను ప్రారంభించారు.

1926లో న్యాయవాదిగా తన కెరీర్‌లో ముగ్గురు బ్రాహ్మణేతర నాయకులను కూడా ఆయన విజయవంతంగా సమర్థించారు. ఈ బ్రాహ్మణ నాయకులు బ్రాహ్మణ సమాజం భారతదేశాన్ని నాశనం చేస్తోందని ఆరోపించారు. తరువాత వారిపై పరువు నష్టం దావా వేశారు. ఈ విజయం బాబాసాహెబ్ కుల వర్గీకరణకు వ్యతిరేకంగా గొప్ప విజయం మరియు అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమానికి దారితీసింది. అదనంగా, బొంబాయి హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు, అతను విద్యను ప్రోత్సహించడానికి మరియు అంటరానివారిని ఉద్ధరించడానికి ప్రయత్నించాడు.

దళితుల విద్య, సంక్షేమం మరియు సామాజిక-ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఆయన బహిష్కృత హితకారిణి సభ అనే కేంద్ర సంస్థను స్థాపించారు. 1927 నాటికి అంటరానితనానికి వ్యతిరేకంగా చురుకైన ఉద్యమాన్ని ప్రారంభించాలని ఆయన నిర్ణయించుకున్నారు. ప్రజా తాగునీటి వనరులను తెరవడానికి ఆయన ప్రజా ఉద్యమాలు మరియు కవాతులను ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన నీటి ట్యాంక్ నుండి అంటరానివారు నీటిని తీసుకోవడానికి కూడా అనుమతించారు. హిందూ దేవాలయాలలోకి ప్రవేశించే హక్కు కోసం కూడా ఆయన పోరాడారు.

1927 చివరలో, ఒక సమావేశంలో, కుల వివక్ష మరియు అంటరానితనాన్ని సైద్ధాంతికంగా సమర్థిస్తున్నందుకు మనుస్మృతిని ఆయన ఖండించారు. భారతదేశంలో, ఉపాధి పుట్టుక ద్వారా నిర్ణయించబడుతుందని దాని ఫలితంగా, ఇతర రంగాలలో శ్రమ చలనశీలతను తగ్గిస్తుందని, ఇది భారతదేశ ఆర్థిక అభివృద్ధిని మరింత ప్రభావితం చేస్తుందని ఆయన నొక్కి చెప్పారు.

### కీలక ఘట్టాలు

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1935లో బొంబాయిలోని ప్రభుత్వ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమితులయ్యారు. ఆ పదవి రెండు సంవత్సరాలు కొనసాగింది. ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని రాంజాస్ కళాశాల స్థాపకుడు శ్రీ రాయ్ కేదార్‌నాథ్ మరణం తర్వాత ఆయన ఆ కళాశాల పాలకమండలికి ఛైర్మన్‌గా పని చేశారు. అక్టోబర్ 13న, నాసిక్‌లోని యోలా మతమార్పిడి సమావేశంలో, అంబేద్కర్ వేరే మతంలోకి మారాలనే తన ఉద్దేశ్యాన్ని ప్రకటించి, తన అనుచరులను హిందూ మతాన్ని విడిచిపెట్టమని ప్రోత్సహించారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1936లో ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించారు, ఇది 1937లో బొంబాయి ఎన్నికల్లో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి 13 రిజర్వ్ మరియు 4 జనరల్ స్థానాలకు పోటీ చేసింది. ఇది వరుసగా 11 మరియు 3 స్థానాలను గెలుచుకుంది.

మే 15, 1936న, ఆయన తన పుస్తకం, ది యానిహిలేషన్ ఆఫ్ కాస్ట్ ను ప్రచురించారు. ఈ సమయంలో, ఆయన కొంకణ్‌లో ప్రబలంగా ఉన్న ఖోటీ వ్యవస్థకు వ్యతిరేకంగా కూడా పోరాడారు. ఇక్కడ "ఖోట్స్" అంటే రైతులను మరియు కౌలుదారులను క్రమం తప్పకుండా దోపిడీ చేసే ప్రభుత్వ రెవెన్యూ కలెక్టర్లు. ప్రభుత్వం మరియు రైతుల మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని ఏర్పరచడం ద్వారా ఖోటీ వ్యవస్థను రద్దు చేయాలనే ఉద్దేశ్యంతో 1937లో బొంబాయి శాసనసభలో అంబేద్కర్ ఒక బిల్లును ప్రవేశపెట్టారు. 1940లో, ముస్లిం లీగ్ పాకిస్తాన్ డిమాండ్ చేస్తూ లాహోర్ తీర్మానం చేసిన తర్వాత, ఆయన "పాకిస్తాన్ పై ఆలోచనలు" అనే 400 పేజీల కరపత్రాన్ని రాశారు, ఇది "పాకిస్తాన్" భావనను దాని అన్ని కోణాల్లో విశ్లేషించింది.

ఆయన రాసిన "శూద్రులు ఎవరు?" అనే రచన బాబా సాహెబ్ అంటరానివారి ఏర్పాటును వివరించడానికి ప్రయత్నిం చాడు. ఆయన రాజకీయ పార్టీ షెడ్యూల్డ్ కులాల సమాఖ్యగా రూపాంతరం చెందింది. 1946లో భారత రాజ్యాంగ సభ ఎన్నికలలో అది పేలవమైన పనితీరును కనబరిచింది. తరువాత, బాబాసాహెబ్ ముస్లిం లీగ్ అధికారంలో ఉన్న బెంగాల్ రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. 1952లో, ఆయన బాంబే నార్త్ యొక్క మొట్టమొదటి భారత సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి ఓడి పోయారు. ఆయన రాజ్యసభ సభ్యుడయ్యారు, ప్రాథమికంగా నియమిత సభ్యుడు. 1954లో భండారా ఉప ఎన్నికలో, ఆయన లోక్‌సభలోకి తిరిగి ప్రవేశించడానికి ప్రయత్నించారు, కానీ ఆయన మూడవ స్థానంలో నిలిచారు.

1948 నుండి, డయాబెటిస్ వల్ల మందుల దుష్ప్రభావాలు మరియు కంటి చూపు తగ్గింది. 1954 జూన్ నుండి అక్టోబర్ వరకు ఆయన మంచంలోనే ఉన్నారు. 1955లో ఆయన ఆరోగ్యం మరింత దిగజారింది. 1957 రెండవ సార్వత్రిక ఎన్నికల సమిస్తున్న సమయంలో అంబేద్కర్ డిసెంబర్ 6, 1956న ఢిల్లీలోని తన ఇంట్లో నిద్రలోనే మరణించారు.

1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను ఇతనికి మరణానంతరం ప్రకటించింది. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు. ఇతను చేసిన విశేష కృషికి ఇతని పుట్టినరోజును "అంబేద్కర్ జయంతి"గా జరుపుకుంటారు. 2012లో ది హిస్టరీ ఛానల్, రిలయన్స్ మొబైల్ భాగస్వామ్యంతో అవుట్ లుక్ మ్యాగజైన్ నిర్వహించిన ది గ్రేటెస్ట్ ఇండియన్ పోల్ లో అతను మొదటి స్థానంలో ఎంపికైయ్యారు.

### స్మరణలు

- అంబేద్కర్‌ను దహనం చేసిన ప్రాంతాన్ని చైత్యభూమిగా పిలుస్తూ, ఆయన స్మారక నిర్మాణాలను ఏర్పాటుచేశారు.
- బి.ఆర్. అంబేద్కర్ రాజగృహం అనేది బి.ఆర్ అంబేద్కర్ స్మారక చిహ్నం, ఇల్లు.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోనసీమ జిల్లాను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాగా 2022 ఏప్రిల్ 2 న పేరు మార్చారు.
- తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నిర్మించిన సచివాలయ భవనానికి 2022 సెప్టెంబరు 15న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం అని పేరు పెట్టబడింది.
- తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ట్యాంక్‌బండ్ సమీపంలోతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా డా. బి.ఆర్. అంబేద్కర్ స్మృతివనంలో నిర్మించిన 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని 2023 ఏప్రిల్ 14న ఆంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ ముని మనవడు ప్రకాశ్ అంబేద్కర్ హాజరయ్యారు.

- బత్తుల గణేష్, జర్నలిస్ట్,
యాదాద్రి భువనగిరి జిల్లా.



# పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

**ఎంఏ ఇక్బాల్ సిపిఎం ఆలేరు పట్టణ కార్యదర్శి**

**ఆలేరు, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):** ఆలేరు బస్టాండ్ వద్ద సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా పేద మధ్యతరగతి మీద భారాలు మోపే విధంగా పరిపాలన సాగిస్తుందని ఆదానీ అంబానీ ల ఆస్తులు వందల రేట్లు పెరుగుతున్నప్పటికీ దేశంలో పేదరికం నిరుద్యోగం విలయతాండవం చేస్తున్నాయని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు దేశాన్ని అధోగతి పాలు చేశాయని పేదలు కడుపునిండా అన్నం తినే పరిస్థితిలేక కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు ప్రపంచ ఆకలి సూచిలో భారతదేశం 104వ స్థానానికి పడిపోయిందని ఏ విధంగా దేశ పరిస్థితులను చూసిన దేశం అన్ని రంగాలలో అన్నారు గతంలో గ్యాస్ ధరలు పెంచినప్పటికీ పేదలకు ఉచితంగా ఇచ్చినటువంటి ఉజ్వల యోజన వినియోగదారుల పైన భారం మోపలేదని కానీ ఈసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉజ్వల యోజన పథకం లబ్ధిదారులకు సైతం 50 రూపాయలు గ్యాస్ పెంచడం కేంద్ర ప్రభుత్వం దోపిడీకి నిదర్శనం అని అన్నారు గత 12 సంవత్సరాల బిజెపి పాలనలో గతంలో ఈ దేశాన్ని పరిపాలించిన అందరు ప్రధానులు చేసిన అప్పు కంటే మన నరేంద్ర మోడీ గారు ఈ 12 సంవత్సరాల కాలంలో పదిరెట్లు అప్పు పెరిగింది అని అన్నారు లక్షల కోట్లుగా తీసుకొస్తున్న అప్పు మరియు పెరిగిన సరుకుల ద్వారా పనుల ద్వారా వస్తున్నటువంటి లక్షల కోట్లు ఉన్నాయో ఎటువైపు పోతున్నాయో తెలియక దేశ ప్రజలు దిక్కుతోచే స్థితిలో ఉండాలని అన్నారు పన్నులు పెరిగినప్పటికీ దేశంలో ఎవరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కొత్త పరిశ్రమలు స్థాపన జరగలేదని మరి దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడంలోనే బిజెపి ఆర్ఎస్ఎస్ అనుకూల శక్తులకు దాసోహం అయిన కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని



అన్నారు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల వల్ల పరోక్షంగా ప్రభావం పడి నిత్యావాసర సరుకులు ధరలు ఆకాశాన్నంటాయని వెంటనే నియంత్రణ కోసం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరీగాడి రమేష్ బొప్పిడి యాదగిరి చెన్న రాజేష్ కాసుల నరేష్ మాదాని నవీన్ మోరీగాడి అశోక్ ఎండి మతిన్ ఎండి చెక్క పరశురాములు ఖలీల్ బర్ల సిద్ధులు ఖడ్గం సుదర్శన్ సాయిని కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# సినీ వార్తలు



## 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'కి అద్భుతమైన రెస్పాన్స్

హీరో ప్రదీప్ మాచిరాజు లేటెస్ట్ లాఫ్టర్ బ్లాక్ బస్టర్ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ దుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ & మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటించింది. వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమాకి ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. అన్ని వర్గాల ప్రేక్షకులు అలరించి సినిమా సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. హీరో ప్రదీప్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఏప్రిల్ 11 మా జీవితంలో మర్చిపోలేని రోజు. మా చిత్రం అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి ప్రేక్షకులు చూసిన రోజిది. ఫస్ట్ ఫ్రైమ్ నుంచి లాస్ట్ ఫ్రేం వరకు ప్రేక్షకుల పెదవులపై నవ్వు ఉంటుందని ప్రామిస్ చేశాను. ఆ ప్రామిస్ ని నిలబెట్టుకున్నాం. మీరు ఈ సినిమా చూస్తామని ప్రామిస్ చేశారు. మీ ప్రామిస్ నిలబెట్టుకుంటున్నందుకు థాంక్యూ సో మచ్. మైత్రి శశి మా టీం కి బిగ్గెస్ట్ స్ట్రెంత్. మా బ్యానర్ లో ఫస్ట్ సినిమా మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ లో రిలీజ్ కావడం మాకు చాలా ఆనందంగా ఉంది. ప్రీమియర్స్ నుంచి సినిమాకి చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఉంది. ఆడియన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. ఆడియన్స్ థియేటర్స్ లో నవ్వుతుంటే మా కడుపు నిండిపోయింది. థియేటర్స్ నుంచి బయటికి వస్తున్న ప్రతి ఒక్కరు ఫేస్ లో స్మైల్ ఉంది. ఇంత మంచి కథని తీసుకొచ్చిన మా డైరెక్టర్ నితిన్ భరత్ కి థాంక్యూ. ఇది బ్యూటిఫుల్ జర్నీ. మమ్మల్ని నమ్మి థియేటర్స్ కొచ్చి సినిమాని ఎంజాయ్ చేస్తున్న ప్రేక్షకులకు థాంక్యూ సో మచ్. సత్య శ్రీను ఈ సినిమాని వారి భుజాల మీద వేసుకుని నడిపించారు. ఆడియన్స్ ఇంతలా నవ్వుతున్నారంటే దానికి ముఖ్య కారణం సత్య అండ్ శ్రీను వాళ్ళ పెట్టిన ఇంట్రెస్ట్ ఎనర్జీ. సత్యతో త్రూ అవుట్ సినిమా చేయడం చాలా హ్యాపీగా ఉంది. బ్రహ్మానందంకి ఎన్నిసార్లు థాంక్స్ చెప్పినా తక్కువే. మేము అడగగానే చాలా పెద్ద మనసుతో ఆయన ఒప్పుకుని సినిమా చేశారు. ఆయన ఎంట్రీతో థియేటర్ దద్దరిల్లింది. ఆయన కాంట్రిబ్యూషన్ సినిమాని ఎక్కడికో తీసుకెళ్లింది. బ్రహ్మాజీ పాన్ ఇండియా ప్రభాకర్ గా అదరగొట్టారు. అలాగే మా బావకి పాత్రలో చేసిన వెన్నెల కిషోర్ కి థాంక్యు.

## ఏప్రిల్ 18న 'డియర్ ఉమ'




తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా 'డియర్ ఉమ' అనే చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. డియర్ ఉమ ట్రైలర్‌ను గమనిస్తే.. సింగర్ అవ్వాలని ప్రయత్నించే హీరో.. డాక్టర్ అవ్వాలని హీరోయిన్.. రెండు వేర్వేరు లక్ష్యాలతో ఉన్న ఆ ఇద్దరూ కలవడం, ఆ తరువాత ప్రమాదం జరగడం, వైద్య రంగంలోని లోపాల్ని చూపుతూ సాగిన సీన్లు ఆద్యంతం ఆసక్తికరంగా ఉన్నాయి. ఇక హీరో హీరోయిన్ల మధ్య సన్నివేశాలు, హీరో యాక్షన్ సీక్వెన్స్‌లు, చివర్లో కార్పోరేట్ కబంద హస్తాల్లోంచి వైద్యరంగాన్ని బయటకు తీసుకురండి అంటూ హీరో చెప్పిన డైలాగ్‌ను చూస్తే మంచి సందేశాన్ని ఇవ్వబోతోన్నట్టుగా అర్థమవుతోంది. ట్రైలర్ లాంచ్ అనంతరం.. సుమయ రెడ్డి మాట్లాడుతూలి .. 'ఓ మంచి కంటెంట్‌ను ఆడియెన్స్‌కు అందించాలని అనుకున్నాను. కథ రాస్తూ ఉండగా ఎంతో కంటెంట్ వచ్చేది. రాజేష్ గారితో నాకు ఎన్నో ఏళ్ల నుంచి పరిచయం ఉంది. ఆయన తన కథలన్నీ పక్కన పెట్టి నా కథ మీద దృష్టి పెట్టారు. అయితే నన్ను నమ్మి డబ్బులు పెట్టేందుకు ఏ నిర్మాత ముందుకు వస్తారా అని అనుకున్నాను. అప్పుడు మా అమ్మ నన్ను సపోర్ట్ చేశారు. నాకు సంగీతం చాలా ఇష్టం. రధన్ చేసిన అందాల రాక్షసి పాటలు చాలా ఇష్టం. అసలు రధన్ మా సినిమాని ఒప్పుకుంటారా? లేదా? అని అనుకున్నాను. కథ చెప్పిన వెంటనే ఆయన ఓకే అన్నారు అని అన్నారు.



## 'విశ్వంభర' భక్తితో నిండిన ఫస్ట్ సింగిల్

మెగాస్టార్ చిరంజీవి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ విశ్వంభర. వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఈ సంవత్సరం మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా చిత్రాలలో ఒకటి. ఇప్పటికే పోస్టర్లు, టీజర్ భారీ అంచనాలను నెలకొల్పాయి. ప్రతిష్టాత్మక యు.వి. క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రం మ్యూజిక్ ప్రమోషన్స్ ని మేకర్స్ ప్రారంభించారు. హనుమాన్ జయంతి శుభ సందర్భంగా, మేకర్స్ ఈ చిత్రం ఫస్ట్ సింగిల్ రామ రామ ను రిలీజ్ చేశారు. ఇది హనుమంతునికి శ్రీరాముడి పట్ల ఉన్న అచంచలమైన ప్రేమ, భక్తిని అందంగా చూపించే ఘన నివాళి. ఈ పాట సోల్ ఫుల్ ఫీమేల్ వాయిస్ తో ప్రారంభమవుతుంది. మెగాస్టార్ చిరంజీవి పవర్ ఫుల్ వాయిస్ "జై శ్రీ రామ్" అనే నినాదాన్ని ప్రతిధ్వనిస్తుంది. శ్రీరాముడు, సీతా కళ్యాణం వేడుకల నేపథ్యంలో సాంగ్ విజువల్ ఫీస్ట్ లా వుంది. హృదయాన్ని హత్తుకునే క్షణంలో హీరో పవిత్ర ఉత్సవానికి శ్రీ హనుమంతునిని ఆహ్వానిస్తాడు. ఈ పాటలో భావోద్వేగం, భక్తిశ్రద్ధను మరింతగా పెంచుతుంది. మొత్తం పాట ఓ గ్రాండ్ సెటప్ లో చిత్రీకరించారు. ఇది ఆధ్యాత్మిక సంప్రదాయాల సారాన్ని అద్భుతంగా చూపించింది.

## పవన్ కళ్యాణ్ తెరంగేట్రం చేస్తున్న 'పురుష'





కామెడీ ప్రధానంగా వచ్చే చిత్రాలకు ప్రస్తుతం ఆదరణ ఎక్కువగా ఉంటోంది. లాజిక్స్ లేకపోయినా కామెడీ వర్కౌట్ అయితే చాలు బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాలు నమోదు చేస్తున్నాయి. ఇక ఇలాంటి పూర్తి అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా 'పురుష:' అనే చిత్రం రాబోతోంది. బ్రహ్మచారి భర్త కావాలని నిర్ణయించుకున్న తరువాత జీవితం యుద్ధభూమిగా మారుతుంది అనే లైన్స్‌తో సినిమాపై ఆసక్తి పెంచేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు జరిగాయి. బత్తుల సరస్వతి సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం.1గా బత్తుల కోటేశ్వరరావు నిర్మాతగా పవన్ కళ్యాణ్ తెరంగేట్రం చేస్తున్నారు. విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఈ మూవీని ఘనంగా ప్రారంభించారు. ఈ చిత్ర ప్రారంభ ముహూర్తానికి వడ్డవల్లి వెంకటేశ్వర రావు(బుల్లబ్బాయ్) క్లాప్ కొట్టగా, బేబీ ఏముల ధరణి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. మళ్లీ రావా , జెర్సీ, మసుధ చిత్రాలకు సహాయ దర్శకుడిగా పనిచేసిన వీరు ఉలవలను ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు.



## 25 న 'సారంగపాణి జాతకం'

హీరో ప్రియదర్శి,దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి, నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ చాలా ఇష్టపడి చేసిన సినిమా 'సారంగపాణి జాతకం'. ఇంటిల్లిపాదినీ కడుపుబ్బా నవ్వించే వినోదాత్మక చిత్రమిది . యూత్ ను ఆకట్టుకునే క్రైమ్ కామెడీ అంశాలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ నెల 25 న సమ్మర్ కూల్ స్పెషల్‌గా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ " మా శ్రీదేవి మూవీస్ పేరు ప్రఖ్యాతులు నిలబెట్టే సినిమా అవుతుంది. కంప్లీట్ ఎంటర్ టైనర్ తీయాలనే నా కోరిక ఈ సినిమా తో నెరవేరింది. ఫస్ట్ కాపీ తో సహా సినిమా రెడీ అయ్యింది. సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తి అయ్యాయి. ఈ నెల 25న మీకు రెట్టింపు ఆనందాన్ని కలిగించే విధంగా మా 'సారంగ పాణి జాతకం'థియేటర్లలో విడుదల కానుంది. నిజానికి 18న విడుదల చేద్దామనుకున్నాం. అయితే బయ్యర్ల సూచన మేరకు, మరిన్ని మంచి థియేటర్ల సౌలభ్యత కోసం 25న వస్తున్నాం. 'బలగం ', '35', 'కోర్టు' సినిమాలతో ప్రియదర్శి రేంజ్ పెరిగింది. మిమ్మల్ని ఈ సినిమాతో 100 శాతం ఎంటర్‌టైన్ చేస్తారాయన. నా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభమైంది ఇంద్రగంటి మోహన కృష్ణ మూవీ 'నాని జెంటిల్‌మన్' . ఆ తర్వాత చక్కని ప్రేమకథతో, సుధీర్ బాబుతో 'సమ్మోహనం'. ఈ రెండూ కూడా మంచి పేరు, సక్సెస్ తెచ్చాయి. ఇప్పుడు ఆ విజయాలను 'సారంగపాణి జాతకం' కొనసాగిస్తుంది. ఇలాంటి సినిమా చేసినందుకు నేను చాలా గర్వపడుతున్నాను." అని తెలిపారు.



## డ్రీమ్‌గర్ల్‌తో మంచి ఫాలోయింగ్

ఎన్ని హిట్లున్నా, ఎంత టాలెంట్ ఉన్నప్పటికీ అన్నిసార్లు అనుకున్నట్టు ఛాన్సలు రావు. ఓ హిట్ సినిమాలో నటించామని ఆ సినిమాకు సీక్వెల్ గా వస్తున్న సినిమాల్లో కూడా తమని తీసుకోవాలని రూలేం లేదు. దానికి తోడు ఈ రోజుల్లో మొదటి భాగంలో ఒకరు నటిస్తే సెకండ్ పార్ట్ లో మరొకరిని తీసుకోవడం ఫ్యాషనైపోయింది. చాలా మంది ఇదే రూల్ ను ఫాలో అవుతున్నారు. ఈ విషయంలో నటి నుష్రత్ బరూచా ఇబ్బంది పడినట్టు తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. ఆయుష్మాన్ ఖురానా, నుష్రత్ బరూచా కలిసి నటించిన డ్రీమ్ గర్ల్ సినిమా మంచి హిట్ అయిన విషయం తెలిసిందే. డ్రీమ్ గర్ల్ సినిమాతోనే నుష్రత్ కు మంచి ఫాలోయింగ్ ఏర్పడడింది. ఈ సినిమాకు సీక్వెల్ గా రూపొందిన డ్రీమ్ గర్ల్2 లో హీరోయిన్ గా తనకు బదులు అనన్యా పాండేను తీసుకోవడంపై అమ్మడు అసహనం వ్యక్తం చేసింది. టీమ్ నిర్ణయాన్ని తప్పుబడుతూ నుష్రత్ ఆ ఇంటర్వ్యూలో మాట్లాడింది. డ్రీమ్ గర్ల్2 టీమ్ తీసుకున్న డెసిషన్ తననెంతగానో బాధించిందని, ఫస్ట్ పార్ట్ లో నటించిన వారంతా సెకండ్ పార్ట్ లో కూడా నటించారని, కేవలం తనను మాత్రమే చిత్ర యూనిట్ పక్కన పెట్టిందని, తన ప్లేస్ లో వేరే హీరోయిన్ ను తీసుకున్నారని, ఆ విషయాన్ని అసలు డైజెస్ట్ చేసుకోలేకపోయానని నుష్రత్ బరూచా వెల్లడించింది. అయితే తనను తీసుకోనందుకు టీమ్ తో తానేమీ ఫైట్ చేయలేదని కూడా నుష్రత్ ఈ సందర్భంగా క్లారిటీ ఇచ్చింది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**